విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




హైదరాబాద్ | సంచిక : 30 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఆగష్టు 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-

# తెలుగువాడిని గెలిపించుకుందాం!





## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

## తరిగొప్పుల మహేందం ప్రజాపతి హర్షం

### పార్టీలకతీతంగా ఉపరాష్ట్రపతిగా గెలిపించుకుందాం

ఎంపీలు ఆత్మప్రబోధానుసారంగా ఓటేయ్యాలి

ఓవైపు రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న ఎన్డీయే

మరోవైపు రక్షించే ప్రయత్నంలో 'ఇండియా': సీఎం ఎ.రేవంత్‌రెడ్డి

**న్యూఢిల్లీ:**ప్రజా స్వేచ్ఛ

ప్రతిపక్షాల కూటమి ఇండియా ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. ఈ విషయాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మంగళవారం ప్రకటించారు. ఎన్‌డిఎ అభ్యర్థి సిపి రాధాకృష్ణన్‌కు వ్యతిరేకంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి పోటీ చేయనున్నారు. ఈ ఎంపికను కాంగ్రెస్ నేతలు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు స్వాగతించారు.

### సుదర్శన్ రెడ్డి తెలంగాణ బిడ్డ కావడం గర్వకారణం: రేవంత్ రెడ్డి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు. సుదర్శన్ రెడ్డి తెలంగాణ బిడ్డ కావడం తమకు గర్వకారణమని ఆయన అన్నారు. జస్టిస్ రెడ్డి లాంటి నిష్కళంకమైన న్యాయవాది, సామాజిక న్యాయం పట్ల నిబద్ధత కలిగిన వ్యక్తిని ఈ పదవికి ఎంపిక చేయడం దేశానికి గొప్ప గౌరవమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

### తరిగొప్పుల మహేందం ప్రజాపతి హర్షం

తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి కూడా జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఎంపికపై సంతోషం వ్యక్తం చేశారు. న్యాయమూర్తిగా ఆయన చేసిన సేవలు, సామాజిక న్యాయం కోసం ఆయన నిలబడిన తీరును ఆయన కొనియాడారు. ఈ ఎంపిక ప్రజాస్వామ్యానికి గొప్ప విజయమని ఆయన అభిప్రాయపడ్డారు.

### న్యాయ నేపథ్యం, సామాజిక న్యాయం పట్ల నిబద్ధత

జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాలో జన్మించారు. ఆయన ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తిగా, గువాహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. ఆయన సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ న్యాయం కోసం నిలబడిన ఒక ప్రగతిశీల న్యాయవాదిగా పేరుపొందారు. ఈ ఎంపికను కాంగ్రెస్ 'భావజాల పోరాటం'గా అభివర్ణించింది. నామినేషన్ ప్రక్రియ ఆగస్టు 21న ముగుస్తుంది. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్
నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

వీలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న

ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక

తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక






| హైదరాబాద్ | సంచిక : 30 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఆగష్టు 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/- |
|---|---|---|---|---|---|---|




ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ...

# జస్టిస్ సుదర్శన్ రెడ్డి

## అనూహ్యంగా తెలంగాణ వ్యక్తికి అవకాశం

- హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా విధులు
- సమావేశమై ఖరారు చేసిన విపక్ష నేతలు

న్యూఢిల్లీ, -ప్రజా స్వేచ్ఛ

ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తమ అభ్యర్థిని పోటీకి నిలపాలని ఇండియా కూటమి నిర్ణయించింది. ఈ మేరకు ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా తెలంగాణకు చెందిన విశ్రాంత జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి పేరును ఇండియా కూటమి మంగళవారం ఖరారు చేసింది. జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి.. గతంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పని చేశారు.

-మిగతా 3 లో



40 అంతస్తుల భవనమంత పొడవైన

# రాకెట్ నిర్మిస్తున్నాం

- వెల్లడించిన ఇస్రో చీఫ్ నారాయణన్

న్యూఢిల్లీ, -ప్రజా స్వేచ్ఛ

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చీఫ్ వీ నారాయణన్ మంగళవారం కీలక వ్యాఖ్యలు చేశారు. ఇస్రో 40 అంతస్తుల భవనం అంత పొడవైన రాకెట్‌ను నిర్మిస్తుందని.. 75 టన్నుల పేలోడ్‌ను తక్కువ ఎత్తులోని భూకక్ష్యలోకి తీసుకెళ్లగలదని తెలిపారు. ఆయన హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ ఏడాది ఇస్రో నావిక్ ఉపగ్రహం, ఎన్1 రాకెట్ వంటి ప్రాజెక్టులను చేపట్టనుందని పేర్కొన్నారు. భారతీయ రాకెట్ ద్వారా 6,500 కిలోల అమెరికన్ కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం తయారు చేసిన మొదటి లాంచర్ 17 టన్నుల బరువు కలిగి ఉండేదని.. ఇది 35 కిలోల పేలోడ్‌ను భూమి దిగువ కక్ష్యకు పంపారన్నారు.ఈ రోజు మనం 75వేల కిలోల పేలోడ్‌ను పంపగల రాకెట్‌ను తయారు చేస్తున్నామని.. దీని ఎత్తు

-మిగతా 3 లో

తెలుగు వాడిని ఉపరాష్ట్రపతిగా

# ఎన్నుకుందాం



## పార్టీలకతీతంగా ఎన్టీఆర్ స్ఫూర్తితో ఓటేద్దాం

రాజ్యాంగ పరిరక్షణకు ఈ ఎన్నిక ఎంతో ముఖ్యం

తెలుగు రాష్ట్రాల పార్టీల నేతలకు సీఎం రేవంత్ వినతి

హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ

పార్టీలకు అతీతంగా తెలుగవాడైన జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆయనను కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపిక చేయలేదని, ఇండియా కూటమి అభ్యర్తిగా మాత్రమే ఎంపిక చేశారని అన్నారు. పివిని నంద్యాల నుంచి ఎన్నుకునే సమయంలో ఆనాడు ఎన్టీఆర్ ఏకగ్రీవ ఎన్నికకు పిలుపునిచ్చారని, ఆయన స్ఫూర్తితో మనమంతా తెలుగువాడైన సుదర్వన్ రెడ్డిని గెలిపించుకుందామని అన్నారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను ఎన్డీయే దుర్వినియోగం చేస్తోందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఏర్పాటు–

-మిగతా 3 లో



చైనా విదేశాంగ మంత్రితో

# ప్రధాని భేటీ..

- సరిహద్దులో శాంతి స్థాపన లక్ష్యంగా చర్చలు..!

న్యూఢిల్లీ, ప్రజా స్వేచ్ఛ

షాంఘై కో–ఆపరేషన్ ఆర్గనైజేషన్ సమావేశాల్లో పాల్గొనాలంటూ చైనా నుంచి పిలుపు అందుకున్న ప్రధాని నరేంద్ర మోడీ ఆ దేశ ప్రతినిధులతో సమావేశం అవుతున్నారు. మంగళవారం ఢిల్లీలో మోడీ చైనా విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ యూ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా చైనీస్ మినిస్టర్‌తో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడంపై ప్రధాని చర్చించారు. అంతేకాదు ఇరుదేశాల సరిహద్దుల్లో శాంతి స్థాపన దిశగా చర్యలు తీసుకోవాలనే అంశాన్ని కూడా మోడీ, వాంగ్ యూల మధ్య ప్రస్తావనకు వచ్చింది.'చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యూను

-మిగతా 3 లో



# తక్షణమే కేబుల్ వైర్లు కట్ చేయండి

- ప్రమాదకారక కేబుళ్లను లేకుండా చూడాలి
- అధికారులకు డీప్యూటి సీఎం భట్టి ఆదేశం

హైదరాబాద్,ప్రజా స్వేచ్ఛ


విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను యుద్ధప్రాతిపదికన తొలగించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఇటీవల రాష్ట్రంలో పలుచోట్ల టీవీ, ఇంటర్నెట్ కేబుళ్ల (వైర్లు) ఏర్పాటులో నిర్లక్ష్యంతో విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. తాజాగా హైదరాబాద్ రామంతాపూర్‌లో ఐదుగురి మృతికి రోడ్డుకు అడ్డంగా లాగిన కేబుల్ తెగి విద్యుత్‌లైనుపై పడటమే కారణమని విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం) అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. దీంతో మంగళవారం

-మిగతా 3 లో

విద్యా ఉద్యోగాల్లోనే

# రిజర్వేషన్లు

- రాజకీయ రిజర్వేషన్ల అవసరం లేదు
- ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించడం లేదు
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు బీజేపీ ప్రత్యామ్నాయం
- వికారాబాద్ పర్యటనలో బీజేపీ అధ్యక్షుడు రాంచంద్రరావు



వికారాబాద్, ప్రజా స్వేచ్ఛ

కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను సైతం మోసం చేస్తోందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. రాబోయే ఏ ఎన్నికలు అయినా బీజేపీ అభ్యర్థులే గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం వికారాబాద్ జిల్లాలో పర్యటించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత మొదటిసారి వికారాబాద్ జిల్లాకు రాంచందర్ రావు వచ్చారు. జిల్లా పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రాంచందర్ రావుకు ఘనస్వాగతం పలికారు. ఆయనను బీజేపీ శ్రేణులు గజమాలతో సన్మానించారు. తేజ ఫంక్షన్ హాల్లో కార్యకర్తల సమావేశంలో పాల్గొని రాంచందర్ రావు ప్రసంగించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ప్రజలను మోసం చేశాయని రాంచందర్ రావు ధ్వజమెత్తారు. విద్య, ఉద్యోగాల్లో మాత్రమే రిజర్వేషన్లు ఉండాలని..


-మిగతా 3 లో

బెట్టింగ్ యాప్‌లకు

# ముకుతాడు

## ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు కేబినేట్ ఆమోదం

- నేడు పార్లమెంట్‌ముందుకు బిల్లు వచ్చే అవకాశం
- కోటా–బురిడీలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం
- కటక్–భువనేశ్వర్ 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి ఓకే
- కేంద్ర కేబినేట్ పలు కీలక నిర్ణయాలు



న్యూఢిల్లీ, -ప్రజా స్వేచ్ఛ

ఆన్‌లైన్ బెట్టింగ్‌ను అరికట్టే దిశగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌ను నేరంగా పరిగణిస్తూ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకురాబోతోంది. దీనికి ప్రధాని మోదీ నేతృత్వంలో మంగళవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆమోదముద్ర వేసినట్లు– సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ బిల్లును బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ప్రధాని మోడీ అధ్యక్షతన మంగళవారం డిల్లీలో కేంద్ర కేబినెట్ భేటీ– అయ్యింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు మంత్రి మండలి ఆమోద ముద్ర వేసింది. భేటీ– అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. ఆన్ లైన్ బెట్టింగ్‌ను ఇకపై తీవ్ర నేరంగా పరిగణించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ వేదికగా బెట్టింగ్‌కు పాల్పడితే శిక్ష తప్పదని, భారీ జరిమానాలు విధించే విధంగా ఆన్ లైన్ గేమింగ్ బిల్లును రూపొందించినట్లు–

-మిగతా 3 లో



# పెట్రోల్ ,డీజిల్ పైపన్నులు ఎత్తేయాలి

- గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి
- చేనేతపై 5శాతం జిఎస్టీ పూర్తిగా ఎత్తేయాలి
- జీఎస్టీ కౌన్సిల్ భేటీ సందర్భంగా కేటీఆర్ బహిరంగ లేఖ

హైదరాబాద్,–ప్రజా స్వేచ్ఛ

ఈ నెల 20న జీఎస్టీ కౌన్సిల్ సమావేశం జరగనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్రానికి బహిరంగ లేఖ రాశారు. జీఎస్టీ స్లాబ్ రద్దు లేదా మార్పు అంటూ కేంద్రం గత వారం రోజులుగా ప్రచారం చేసుకుంటుంది. వీటి ద్వారానే ప్రజల జీవితాల్లో నిజమైన దీపావళి వస్తుంది అంటూ ప్రాపగాండ చేస్తుంది. గత పుష్కరకాలంగా లక్షల కోట్ల రూపాయలు పెంచిన పెట్రోల్, డీజిల్, ఎల్పిజి రేట్ల రూపంలో ప్రజల నుంచి దోచుకుంది.

-మిగతా 3 లో

# తెలంగాణ కోటా యూరియాను ఇవ్వండి

- రైతులను ఇబ్బందులు పడకుండా చూడండి
- బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు మానితే మంచిది
- పీసీసీచీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



హైదరాబాద్, -ప్రజా స్వేచ్ఛ

తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియా ఇవ్వకుండా కేంద్రం దోబూచులాడుతోందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. తద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని బద్నాం చేసే ప్రయత్నం కేంద్రం ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. తెలంగాణకు రావాల్సిన యూరియా వాటాపై హైదరాబాద్‌లోని గాంధీ భవన్ వేదికగా టీ–పీసీసీ చీఫ్ మహేష్

-మిగతా 3 లో

# భారత్-చైనా సరిహద్దులు ప్రశాంతం



**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**

భారత్ - చైనా దేశాల మధ్య సరిహద్దులు ప్రశాంతంగా ఉన్నాయని, భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ అన్నారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు సానుకూల దిశగా పయనిస్తున్నాయని చెప్పారు. గత ఏడాది అక్టోబర్‌లో సరిహద్దుల్లో సైనిక ప్రతిష్టంభన తొలగినప్పటి నుంచి రెండు దేశాల మధ్య శాంతియుత వాతావరణం నెలకొందని, దీనివల్ల రెండు దేశాలూ ప్రయోజనం పొందాయని దోవల్ పేర్కొన్నారు.సరిహద్దు వివాదంపై చర్చించేందుకు ఢిల్లీకి వచ్చిన చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో మంగళవారం అజిత్ దోవల్ భేటీ అయ్యారు. ఇద్దరూ ప్రత్యేక ప్రతినిధుల స్థాయిలో 24వ విడత చర్చలు జరిపారు. ప్రధాని నరేంద్ర మోదీ చైనా పర్యటనకు కొన్ని రోజుల ముందు ఈ భేటీ జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. చైనాలోని టియాన్జిన్‌లో ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సు జరగనుంది.ఆ సదస్సుకు ప్రధాని మోదీ హాజరుకానున్నారని దోవల్ ధృవీకరించారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక ప్రతినిధుల స్థాయి చర్చలు చాలా కీలకమైనవని ఆయన పేర్కొన్నారు. గత తొమ్మిది నెలలుగా భారత్-చైనా సంబంధాలు మెరుగుపడుతున్నాయని అజిత్ దోవల్ తెలిపారు. 'సరిహద్దులు ప్రశాంతంగా ఉన్నాయి. శాంతి, సామరస్యం నెలకొన్నాయి. మన ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడ్డాయి. గత ఏడాది అక్టోబర్‌లో రష్యాలోని కజాన్‌లో ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ భేటీ తర్వాత ఈ కొత్త వాతావరణం ఏర్పడింది. అప్పటి నుంచి ఇరు దేశాలు ఎంతో లబ్ధి పొందాయి' అని దోవల్ చెప్పారు. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా రెండు దేశాల సంబంధాల్లో ఎదురైన ఆటుపోట్లు ఎవరికీ మంచివి కావని అన్నారు. గత ఏడాది మోదీ, జిన్‌పింగ్ భేటీ ద్వైపాక్షిక సంబంధాల అభివృద్ధికి సరైన దిశానిర్దేశం చేసిందని, సరిహద్దు సమస్య పరిష్కారానికి ఊతమిచ్చిందని తెలిపారు. 'సరిహద్దుల్లో ఇప్పుడు నెలకొన్న స్థిరత్వం మాకు సంతోషాన్ని కలిగిస్తోంది. ప్రధాని మోదీ మా ఆహ్వానం మేరకు ఎస్సీఓ సదస్సు కోసం చైనాకు రానుండటాన్ని మేం ఎంతో ముఖ్యమైనదిగా భావిస్తున్నాం' అని పేర్కొన్నారు. కాగా 2020 ఏప్రిల్-మే నెలల్లో లఢక్‌లోని వాస్తవాధీన రేఖ వద్ద మొదలైన సైనిక ప్రతిష్టంభన, ఆ తర్వాత గల్వాన్ లోయలో జరిగిన ఘర్షణల కారణంగా ఇరు దేశాల సంబంధాలు ఆరు దశాబ్దాల కనిష్ఠ స్థాయికి పడిపోయాయి. 2024 అక్టోబర్ 21న ప్రతిష్టంభనకు తెరపడటంతో ఆ తర్వాత రెండు రోజులకే మోదీ-జిన్‌పింగ్ కజాన్‌లో సమావేశమై సంబంధాలను సాధారణ స్థితికి తీసుకురావాలని నిర్ణయించారు. తాజా చర్చల్లో సరిహద్దుల్లో నమ్మకాన్ని పెంచే చర్యలపై కూడా దృష్టి సారించనున్నారు. ఈ పర్యటన ఆఖరులో వాంగ్ యీ ప్రధాని మోదీతోనూ సమావేశం కానున్నారు.

# ఆమెరికాలో 6 వేల విద్యార్థి వీసాలు రద్దు




**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**

అమెరికా లో వీసా నిబంధనలు ఉల్లంఘించిన విద్యార్థులపై అక్కడి అధికార యంత్రాంగం కఠిన చర్యలు తీసుకుంటోంది. తాజాగా 6 వేల మంది అంతర్జాతీయ విద్యార్థుల వీసాల ను రద్దు చేసినట్లు ఓ అంతర్జాతీయ మీడియా సంస్థ తన కథనంలో పేర్కొంది. అమెరికా విదేశాంగశాఖ ఈ విషయాన్ని వెల్లడించినట్లు ఆ మీడియా కథనం తెలిపింది. ఆ 6 వేల మందిలో 4 వేల మంది దేశ చట్టాలను ఉల్లంఘించడం, దాడులు, మత్తులో డ్రైవింగ్, దోపిడీలకు పాల్పడటం లాంటివి చేసినట్లు తెలుస్తోంది.అమెరికా చట్టాల్లోని ఐఎన్ఏ 3బీ కింద ఉగ్రవాదానికి పాల్పడిన దాదాపు 300 మంది కూడా ఆ జాబితాలో ఉన్నారు. కొత్త విద్యాసంవత్సరం ప్రారంభంలో ఈ వీసాల రద్దు వ్యవహారం వెలుగులోకి రావడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత దేశంలో ఉన్నత విద్యావ్యవస్థను పునర్వ్యవస్థీకరించే పనిలోపడ్డారు. ప్రధాన విశ్వవిద్యాలయాలను లక్ష్యంగా చేసుకొని తీవ్రస్థాయిలో పాలసీల మార్పులు చేపట్టారు.ఇవి అంతర్జాతీయ విద్యార్థులపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. తొలుత జనవరిలో యాంటీ సెమిటిజమ్ (యూదులపై వ్యతిరేకత) ను అరికట్టేలా బిల్లును పాస్ చేశారు. అంతర్జాతీయ విద్యార్థులు పాలస్తీనాకు మద్దతుగా ఆందోళనలు చేపడితే.. నూతన ఆదేశాల ప్రకారం వారిని దేశ బహిష్కరణ చేయవచ్చు. విదేశీ విద్యార్థులకు కొత్త ఇంటర్వ్యూల షెడ్యూల్‌ను నిలిపివేస్తూ జూన్‌లో ట్రంప్ కార్యవర్గం నిర్ణయం తీసుకొంది. అనంతరం సోషల్ మీడియా వెట్టింగ్‌ను కఠినతరం చేశారు. ఫారెన్ స్టూడెంట్స్ కచ్చితంగా వారి సామాజిక మాధ్యమ ఖాతాలు బహిర్గతం చేయాలని ఆదేశించారు. విద్యార్థుల పోస్టులు, కామెంట్లు, లైక్‌లను అమెరికా అధికారులు పరిశీలించి, వారు జాతీయ భద్రతకు ముప్పు కాదని భావిస్తే మాత్రమే వీసా ప్రక్రియలో ముందుకు వెళ్తారు. ఇక కీలక విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలకు కేటాయించిన నిధుల్లో కోత విధించారు. క్యాంపస్‌లలో పాలస్తీనా అనుకూల ఆందోళనల్లో పాల్గొన్న చాలామంది విదేశీ విద్యార్థులను అరెస్టు చేయించారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ విద్యార్థులను చేర్చుకోకుండా బ్లాక్ చేశారు. ఈ క్రమంలో ట్రంప్ కార్యవర్గం, విశ్వవిద్యాలయం మధ్య న్యాయపోరాటం మొదలైంది. గత ఏడాది గణాంకాల ప్రకారం దాదాపు 10 లక్షల మందికి పైగా అంతర్జాతీయ విద్యార్థులు అమెరికాలో చదువుతున్నారు. వారి నుంచి దాదాపు 43.8 బిలియన్ డాలర్లు అమెరికాకు లభించాయని అసోసియేషన్ వెల్లడించింది.

## గల్లంతైన 70మందిని ప్రాణాలతో గుర్తించడం అసాధ్యం



**జమ్మూ -ప్రజా స్వేచ్ఛ**

జమ్మూకాశ్మీర్‌లోని కిష్త్వార్‌లో గల్లంతైన 70మందిని ప్రాణాలతో గుర్తించడం దాదాపు అసాధ్యమని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. కిస్త్వార్‌లోని మాతా చాంది ఆలయానికి వెళ్లే మార్గం పొడవునా కుంభవృష్టి కారణంగా భారీ వర్షాలు కురవడంతో 64మంది మరణించగా, పలువురు గాయపడిన సంగతి తెలిసిందే. మంగళవారం ఒమర్ అబ్దుల్లా మీడియాతో మాట్లాడుతూ.. కిష్త్వార్‌లో పరిస్థితి అందరికీ తెలిసిందేనని, రోజులు గడుస్తున్న కొద్దీ గల్లంతైన 70మందిని సజీవంగా గుర్తించడం దాదాపు అసాధ్యంగా కనిపిస్తోందని అన్నారు. ఈ పరిస్థితుల్లో అంత్యక్రియలు నిర్వర్తించేందుకు మృతదేహాలనైనా కుటుంబసభ్యులకు అప్పగించేందుకు యత్నిస్తున్నామని అన్నారు.ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల పునరావాసంపై కూడా దృష్టి సారించామని అన్నారు. ఆగస్టు 14న కుంభవృష్టి తర్వాత చొసోటి గ్రామంపై కొండచరియలు విరిగిపడటంతో పాటు కొనిఫెర్ చెట్లు కూలిపోయయని అన్నారు. యాత్ర బేస్ క్యాంప్, తాత్కాలిక మార్కెట్ సహా కొన్ని దేవాలయాలు నేలమట్టమయ్యాయని అన్నారు. సుమారు 16 నివాసాలు దెబ్బతిన్నాయని చెప్పారు. పోలీసులు, సైన్యం, ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, సిఐఎస్ఎఫ్ మరియు బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ సంయుక్త బృందాలు సహాయక చర్యల్లో పాల్గన్నాయని అన్నారు. వందలాది మంది సహాయక సిబ్బందితో పాటు బండరాళ్లను పగలగొట్టే యంత్రాలు, డ్రిల్ సహా భారీ యంత్రాలను మోహరించామని, మృతదేహాలను వెలికితీసేందుకు యత్నిస్తున్నామని అన్నారు.

## మరాఠా యోధుడి ఖడ్గం సేకరణ



**ముంబయి,**

17-18 శతాబ్దాల మధ్యకాలంలో మరాఠా సామ్రాజ్యాన్ని దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించిన యోధుడు ఒకటో రఘుజి భోంస్లేకి చెందిన ఖడ్గాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం సేకరించింది. లండన్‌లో జరిగిన ఒక వేలంపాటలో చేజిక్కించుకున్న ఈ ఖడ్గాన్ని ముంబయికి తీసుకొచ్చారు. ఇది దేశ వారసత్వ సంపదను పునరుద్ధరించేందుకు ఉద్దేశించిన చర్య అని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ అన్నారు. ఖడ్గాన్ని పి.ఎల్.దేశ్‌పాండే అకాడమీలో భద్రపరిచామని, సాంస్కృతిక శాఖ మంత్రి అశీశ్ షెలార్ అన్నారు. ఈ ఖడ్గాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లేందుకు ఒక బైక్ ర్యాలీ నిర్వహించాలని ముందు నిర్ణయించారు కానీ భారీ వర్షాల కారణంగా దాన్ని రద్దు చేశారు. ఛత్రపతి షాహు మహారాజ్‌కు సేనాపతిగా పనిచేసిన రఘుజీ భోంస్లే నాగ్‌పుర్ సామ్రాజ్య స్థాపకునిగా ప్రసిద్ధుడు. ఆయన మరాఠా సామ్రాజ్యాన్ని బెంగాల్, ఒడిశా తదితర ప్రాంతాలకు విస్తరించారు.

# ఎన్‌డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు ప్రతిపక్షాలు మద్దతివ్వాలి



**న్యూఢిల్లీ -ప్రజా స్వేచ్ఛ**

వచ్చే నెల 9న జరిగే ఉప రాష్ట్రపతిఎన్నికకు సంబంధించి ఎన్‌డీఏ కూటమి తమ అభ్యర్థిని ప్రకటించిన విషయం తెలిసిందే. మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ను తమ అభ్యర్థిగా బరిలోకి దింపింది. ఈ నేపథ్యంలో ఎన్‌డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని ప్రతిపక్షాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీవిజ్ఞప్తి చేశారు.సీపీ రాధాకృష్ణన్ వివాదాలు లేని జీవితాన్ని గడిపారని, ఆయన చాలా వినయపూర్వకమైన వ్యక్తి అని ప్రధాని మోదీ కొనియాడారు. ఈ మేరకు ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు ప్రతిపక్షాలు సహా అన్ని పార్టీలూ సహకరించాలని కోరారు. ఈ విషయంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్ని పార్టీల ఎంపీలతో నిరంతరం చర్చలు జరుపుతున్నట్లు చెప్పారు. పార్లమెంటులోని బాలయోగి ఆడిటోరియంలో ఎన్డీయే ఎంపీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌ను ఎన్‌డీఏ ఎంపీలకు ప్రధాని మోదీ పరిచయం చేశారు. అనంతరం ఆయనను ప్రధాని, కేంద్ర మంత్రులు సన్మానించారు.

## ఊచకోత.. 52 మందిని నరికి చంపిన తిరుగుబాటుదారులు



**కాంగో ప్రజా స్వేచ్ఛ**

మధ్య ఆఫ్రికా దేశమైన కాంగో లో దారుణం చోటు చేసుకుంది. తిరుగుబాటుదారులు నరమేధం సృష్టించారు. నిద్రలో ఉన్న సివిలియన్లను లేపి కత్తులు, గొడ్డళ్లతో అతికిరాతకంగా నరికిచంపారు. ఈ ఊచకోతలో 52 మంది ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక మీడియా నివేదించింది. ఇస్లామిక్ స్టేట్ మద్దతు కలిగిన అలైట్ డెమోక్రటిక్ ఫోర్సెస్ (ఏడీఎఫ్) ఈ ఊచకోతకు పాల్పడినట్లు పేర్కొంది. సైన్యం చేతిలో ఎదురైన పరాభవానికి ప్రతీకారంగానే ఈ దారుణానికి ఒడిగట్టినట్లు స్థానిక అధికారులు పేర్కొన్నారు.ఈ నెల 9 నుంచి 16వ తేదీ మధ్య తూర్పు కాంగోలోని బెనీ , లుబెరో ప్రాంతాల్లో ఈ దాడులు జరిగినట్లు స్థానిక అధికారులు తెలిపారు. 'నిద్రపోతున్న నివాసితులను లేపి ఓ చోటకు చేర్చారు. వారందరినీ తాళ్లతో కట్టేసి వేట కొడవళ్లు, గొడ్డళ్లతో అతికిరాతకంగా నరికి చంపారు. ఈ ఊచకోతలో మెలియా గ్రామంలోనే దాదాపు 30 మంది పౌరులు మరణించారు. బాధితుల్లో పిల్లలు, మహిళలు ఉన్నారు. కొందరిని ఇళ్లలోనే గొంతుకోసి హతమార్చారు. అనేక ఇళ్లకు నిప్పు పెట్టారు' అని లుబెరోలోని బాపెరే సెక్టార్ అధిపతి మెకైర్ సివికునులా తెలిపారు. ఈ ఘటనలో మరణించిన వారి సంఖ్య మరింత ఎక్కువగానే ఉంటుందని స్థానిక మీడియా పేర్కొంది. కాగా, జులై చివరిలో తూర్పు కాంగోలోని ఓ క్యాథలిక్ చర్చిపై ఏడీఎఫ్ తిరుగుబాటుదారులు దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ దాడిలో 38 మంది ప్రాణాలు కోల్పోయారు.

## అది ఫేక్ యాప్.. బీ కేర్‌ఫుల్..

### -బలగాలకు సీఆర్పీఎఫ్ అలర్ట్



**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**

ఒక ఫేక్ యాప్ విషయంలో 'సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ అప్రమత్తమైంది. సీఆర్పీఎఫ్‌కు చెందిన ప్రామాణిక ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో ఒకదాన్ని అనుకరించేలా ఆ యాప్ ఉందని తెలిపింది. సిబ్బంది వ్యక్తిగత, సంస్థాగత వివరాలను తస్కరించేలా ఆ యాప్ ఉందని, అది భద్రతాపరంగా తీవ్రమైన ముప్పును కలిగించే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా వ్యవహరించాలని మొత్తం 3.25 లక్షల మంది సిబ్బందికి సీఆర్పీఎఫ్ సూచించింది.'సంభవ్ అప్లికేషన్ రైటర్' పేరిట ఓ యాప్‌పై వాట్సాప్, యూట్యూబ్ సహా ఆయా ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంలలో ప్రచారం జరుగుతోందని సీఆర్పీఎఫ్ ఐటీ విభాగం అడ్వైజరీ జారీ చేసింది. ఆ అప్లికేషన్‌ను తాము రూపొందించలేదని, వినియోగానికి కూడా సిఫార్సు చేయలేదని ఓ అధికారి తెలిపారు. ఆన్‌లైన్ ప్లే స్టోర్‌ల నుంచి దాన్ని తొలగించాలని ప్రభుత్వ సైబర్ భద్రతాసంస్థలను కోరినట్లు ఆయన వెల్లడించారు.సీఆర్పీఎఫ్ సంభవ్' పేరిట అసలైన యాప్ వినియోగంలో ఉంది. బలగాలు, ఇతర సిబ్బంది తమ వేతనాలు, సెలవులు, బదిలీలకు అర్హత వంటి వ్యక్తిగత, అడ్మినిస్ట్రేటివ్ వివరాలను పరిశీలించేందుకు దాన్ని ఉపయోగిస్తారు. అయితే 'సంభవ్ అప్లికేషన్ రైటర్' పేరిట చక్కర్లు కొడుతున్న నకిలీ యాప్.. సిబ్బందికి ఉపయుక్తంగా ఉంటుందని చెబుతూ వారి వివరాలు అడుగుతోందని సీఆర్పీఎఫ్ తన అడ్వైజరీలో పేర్కొంది. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

## ముంబైలో భారీ వర్షం..

### ఆలస్యంగా నడుస్తున్న 250 విమానాలు..

### పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు



**ముంబయి, ప్రజా స్వేచ్ఛ**

దేశ ఆర్థిక రాజధాని ముంబై లో మంగళవారం కూడా భారీ వర్షం కొనసాగింది. కుండపోత వర్షానికి నగరం మొత్తం స్తంభించిపోయింది. రోడ్లన్నీ నదులను తలపిస్తున్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కారణంగా పాఠశాలలు, కళాశాలలకు అధికారులు సెలవు ప్రకటించారు. ప్రభుత్వ కార్యాలయాలకు కూడా సెలవు ఇచ్చారు. కొనసాగుతున్న భారీ వర్షం నేపథ్యంలో ప్రైవేటు సంస్థలు కూడా తమ ఉద్యోగులకు ఇంటి నుంచి పనిచేసే అవకాశం కల్పించాలని సూచించారు.ఆర్థిక రాజధానిలో నిరంతరాయంగా కొనసాగుతున్న కుండపోత వర్షంతో జనజీవనం స్తంభించిపోయింది. విమాన రాకపోకలపై కూడా తీవ్ర ప్రభావం పడింది. ఫ్లైట్ రాడార్ డేటా ప్రకారం.. దాదాపు 250 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ముంబై ఎయిర్‌పోర్ట్‌నుంచి బయల్దేరే దాదాపు 155 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ముంబైకి వచ్చే విమానాలు కూడా ఆలస్యం అవుతున్నాయి. దీంతో పలు ఎయిర్‌లైన్స్ తమ ప్రయాణికులకు ట్రావెల్ అడ్వైజరీలు జారీ చేశాయి. మరోవైపు రైల్వే ట్రాక్‌లపై పెద్ద ఎత్తున నీరు చేరటంతో సెంట్రల్ రైల్వే మార్గంలో పలు రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఇదిలా ఉండగా.. ముంబై నగరం, శివారు ప్రాంతాల్లో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు రెడ్ అలర్ట్ జారీ చేసింది.

# ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి

(మొదటి తరువాయి)

2007 నుంచి 2011 మధ్య సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి విధులు నిర్వహించారు. ఆ తర్వాత గోవా లోకాయుక్తగా సైతం ఆయన పని చేశారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం గ్రామం. ఉప రాష్ట్రపతి ఎన్నిక ఏకగ్రీవం చేయాలని మోదీ ప్రభుత్వంలోని పలువురు కేంద్ర మంత్రులు పిలుపునివ్వగా, ఇండియా కూటమి నీళ్లు చల్లింది. ఆ క్రమంలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి పేరును తెరపైకి తీసుకువచ్చింది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో దక్షిణాదికి ప్రాతినిధ్యం కల్పిస్తున్నట్లు సీపీ రాధాకృష్ణన్‌ను తమ అభ్యర్థిగా బీజేపీ ఇప్పటికే ప్రకటించింది. ఇండియా కూటమి సైతం ఈ ఎన్నికల్లో తమ అభ్యర్థిగా దక్షిణాదికి చెందిన వ్యక్తినే ఎంపిక చేయాలని భావించింది. అందులోభాగంగా తెలంగాణకు చెందిన జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి పేరును ఎవరూ ఊహించని విధంగా తెరపైకి తీసుకు వచ్చింది. మంగళవారం న్యూఢిల్లీలో ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాల పార్టీల నేతలు సమావేశమయ్యారు. ఈ ఎన్నికల్లో అభ్యర్థిని నిలపాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు ఇండియా కూటమి నుంచి డీఎంకే ఎంపీ తిరుచ్చి శివను రంగంలోకి దింపుతారంటూ ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ అకస్మాతుగా రాజీనామా చేశారు. అనారోగ్య కారణంగానే తాను ఈ పదవి నుంచి తప్పుకుంటున్నట్లు- ఆయన ప్రకటించారు. కానీ ఆయనకు ఇంకా రెండేళ్లకు పైగా పదవి కాలం ఉన్నప్పటికీ ఎందుకు రాజీనామా చేశారంటూ మోదీ ప్రభుత్వంపై ఇండియా కూటమిలోని పలు రాజకీయ పార్టీల నేతలు విమర్శలు సంధించారు. ఇక జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేయడంతో ఆ పదవికి ఎన్నిక అనివార్యమైంది. ఇక ఎన్డీయే కూటమి అభ్యర్థిగా బరిలో దిగుతారంటూ.. పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. అయినా చివరకు ఆ పదవి ప్రస్తుత మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ వరించింది. దీంతో ఆయన ఉప రాష్ట్రపతి పదవికి నామినేషన్ దాఖలు చేయనున్నారు. అయితే ప్రభుత్వంలో అత్యున్నత స్థాయి పదవులకు వివిధ రాష్ట్రాల గవర్నర్లను ఎన్డీయే ఎంపిక చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రాష్ట్రపతిగా ద్రౌపది ముర్మతోపాటు- ఇటీవల ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగదీప్ దన్‌ఖన్ సైతం ఈ పదవి చేపట్టేముందు గవర్నర్‌గా విధులు నిర్వహించిన సంగతి తెలిసిందే. అలాగే సీపీ రాధాకృష్ణను సైతం మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేశారు. ఈ క్రమంలో దక్షిణ్యాదికే చెందిన మాజీ సుప్రీం న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేయడం ద్వారా ఇండియా కూటమి అధికారెన్‌డిఎకు షాక్ ఇచ్చింది.

# పేదరిక నిర్మూలనే పీ-4 లక్ష్యం

(మొదటి తరువాయి)

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గివ్ బ్యాక్ అనేది మన సమాజ నినాదం కావాలని దిశానిర్దేశం చేశారు. సమాజం వల్ల పైకి వచ్చిన వారు తిరిగి సమాజానికి ఎంతో కొంత తిరిగి చేయాలని కోరారు. సంపద ప్రజలకు మెరుగైన జీవనం కలిగేలా ఉపయోగపడాలని సూచించారు.పీ4 చాలామంది జీవితాల్లో గొప్పమార్పు అవుతుందని ఉద్ఘాటించారు. ఇంటర్ పాస్ అయిన అమ్మాయికి రెండు నెలల్లో ట్రైనింగ్ ఇచ్చి నెలలో ఉద్యోగం ఇచ్చి ఉపాధి కల్పించామని చెప్పుకొచ్చారు. ఆ అమ్మాయి భవిష్యత్తులో మార్గదర్శి కావాలని కోరుకుంటుందని సీఎం చంద్రబాబు తెలిపారు. పీ4పై శక్తి ఉండే ప్రతి వ్యక్తి అండగా ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఉగాది రోజు పీ4 కార్యక్రమం గురించి మొదటిసారిగా చెప్పానని.. నేడు ప్రారంభించానని గుర్తుచేశారు. 13,40,600 బంగారు కుటు-ంబాలను ఇప్పుడు మార్గదర్శులు దత్తతు తీసుకొంటున్నారని తెలిపారు. పీ4లో 15 లక్షలు కుటు-ంబాలను టార్గెట్‌గా పెట్టు-కున్నామని... ఇది మానవతా ధృక్పథంతో చేసే స్వచ్ఛంద కార్యక్రమమని ఉద్ఘాటించారు. పీ4లో చేరాలని ఎవరినీ ఎలాంటి బలవంతం చేయడం లేదని... మీరు ఈ కార్యక్రమంలో పాల్గొంటే మీకు గొప్ప సంతృప్తి కలుగుతుందని చెప్పుకొచ్చారు. 250 కుటుంబాలను తానే దత్తతు తీసుకొని వారిని స్వయంగా మానిటర్ చేస్తున్నానని వివరించారు. ఇకపై ప్రభుత్వ పాలసీలు పేదలకు అనుకూలంగానే ఉంటాయని.. అదే సమయంలో సంపద సృష్టించాలని అన్నారు. ఏమాత్రం మనస్సున్నా పీ4 ఆచరణ సాధ్యమేనని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లని ఎన్టీఆర్ అన్నారు. అప్పట్లో వెలుగు అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చాం. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా వెలుగు కార్యక్రమం నడిచింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో భారత్ నాల్గోస్థానానికి వచ్చింది. రాబోయే రోజుల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో మూడో స్థానానికి రానుంది. చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. ప్రతీ ఏడాది రైతులకు రూ.20 వేలచొప్పున పెట్టుబడి సహాయం చేస్తున్నాం. కుటు-ంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తున్నాం. ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. గ్యాస్ ధరలు పెరిగాయని మళ్లీ కొందరు క-÷-టటె-ల పొయ్యి వాడారు. అందుకే మహిళల కోసం ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. ఒకప్పుడు ఆడబిడ్డలను చదివించే వారు కాదు. కాలేజీలు, ఉద్యోగాల్లో ఆడబిడ్డలకు రిజర్వేషన్లు కల్పించాం. ఫలితంగా చదువుకునే ఆడవారి సంఖ్య పెరిగింది. ఇప్పుడు భర్తల కంటే భార్యలే ఎక్కువగా సంపాదిస్తున్నారు' అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

# బెట్టింగ్ యాప్‌లకు ముకుతాడు

(మొదటి తరువాయి)

కేంద్రం తెలిపింది. ఇకపై ఆన్ లైన్ గేమింగ్ ఫ్లాట్‌ఫామ్స్‌పై కేంద్రమే నేరుగా నిఘా పెట్టనుంది. ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్, వెబ్‌సైట్స్ ఆగడాలకు మన దేశంలో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. చేపకు గాలం వేసినట్టు- కొత్త కస్టమర్లకు మొదట్లో రూ. వందకు రూ. రెండొందలు.. రూ. వెయ్యికి రెండు వేలు, మూడు వేలు ఇస్తూ మెల్లిగా ఊబిలోకి లాగుతున్నారు. ఈజీ మనీ కోసం అత్యాశతో కొందరు, వ్యసనాల బారిన పడి ఇంకొందరు.. పగలు, రాత్రి తేడా లేకుండా 24 గంటలు మునిగి తేలుతున్నారు. గతంలో ఈ వ్యసనం కొంతమంది యువత వరకే పరిమితమవగా..ఇప్పుడది ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు, సాఫ్ట్వేర్ ఇంజినీర్లు, బ్యాంకర్లు..అనే తేడా లేకుండా ప్రతి రంగానికి చేరింది. ప్రతి వంద మందిలో దాదాపు 95 శాతం మంది చేతులు కాల్చుకుని, ఆర్థికంగా చితికిపోతున్నారు. డబ్బుల కోసం కొందరు అడ్డదారి తొక్కుతుండగా..అవమానంగా భావించేవారు తమ ప్రాణాలతోపాటు కుటుంబ సభ్యుల ప్రాణాలు బలి తీసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇకపై ఈ ఆన్ లైన్ బెట్టింగ్ ఆగడాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ఆన్ లైన్ గేమింగ్ బిల్లుకు ఆమోదం తెలిపింది. ఏదైనా పెద్ద ఘటన.. లేదంటే కుటుంబ సభ్యులు వీటి బారినపడి బలైన చోట మాత్రమే ఫిర్యాదు ఆధారంగా పోలీసులు స్పందిస్తున్నారు. లేదంటే ఇది తమ పనికాదన్నట్టు- లైట్ తీసుకుంటు-న్నారనే విమర్శలున్నాయి. పలువురు సినీ, క్రీడా ప్రముఖులు ఈ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు దర్యాప్తు సంస్థల నుంచి విచారణ ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఈ యాప్స్‌పై నిషేధం ఉంది. అయిన ప్పటికీ నిఘా వ్యవస్థల కళ్లుగప్పి కొందరు వీటిని వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో బెట్టింగ్ యాప్స్‌పై చర్యలకు కేంద్రం సిద్ధమైనట్లు- తెలుస్తోంది. ఇకపోతే రాజస్థాన్‌లోని కోటా- బుందిలో రూ.1507 కోట్లతో కొత్త విమానాశ్రయ నిర్మాణానికి కేబినేట్ ఆమోదం తెలిపింది. రూ.8307.74 కోట్లతో హైబ్రిడ్ యాన్యుటీ- మోడ్‌లో భువనేశ్వర్ బైపాస్ నిర్మించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.రాజస్థాన్‌లోని కోటా-బురిడీలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కోటా ఎయిర్‌పోర్ట్‌కు 440.06 హెక్టార్ల భూమి, రూ.1507 కోట్ల మంజూరుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అలాగే.. ఒడిశాలో కటక్-భువనేశ్వర్ 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. రూ.8307 కోట్ల వ్యయంతో భువనేశ్వర్ రింగ్‌రోడ్డు నిర్మాణాం చేపట్టానున్నారు. కోట-బుండి గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాన్ని రూ.1507.00 కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి చేయడానికి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ- ఆఫ్ ఇండియా చేసిన ప్రతిపాదనను కేబినెట్ ఆమోదించిందని తెలిపారు. భారీగా పెరిగిన వాహనాల రద్దీని క్రమబద్దీకరించడానికి ఒడిశాలో కటక్-భువనేశ్వర్ మధ్య 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి కేబినెట్ అప్రూవల్ తెలిపిందన్నారు. ఈ ప్రాజెక్ట్ కటక్, భువనేశ్వర్, ఖోర్ధా నగరాల నుండి ట్రాఫిక్‌ను మళ్లించడం ద్వారా ఒడిశా, ఇతర తూర్పు రాష్ట్రాలకు గణనీయమైన ప్రయోజనాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ సరుకు రవాణా సామర్థ్యాన్ని మరింత పెంచుతుందని.. అలాగే ఈ ప్రాంతంలో సామాజిక-ఆర్థిక వృద్ధిని పెంచుతుందని పేర్కొన్నారు.

## వాయుగుండం ప్రభావంతో భారీ వర్షాలు

(మొదటి తరువాయి)

పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. అన్ని పోర్టులలోనూ మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోందన్నారాయన. కోస్తా తీరం వెంబడి 45 నుంచి 55 కిలోమీటర్లు వేగంతో ఈదురు గాలులు వీస్తాయని.. మత్స్యకారులు వేటకు వెళ్లవొద్దని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. ఒరిస్సాలోని భవానీ పట్నానికి 90 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతమై ఉందన్నారు. ఈ వాయుగుండం దక్షిణ ఒరిస్సా, దక్షిణం చత్తీస్‌ఘడ్ మీదుగా ప్రయాణించి అల్ప పీడనముగా బలహీనపడే అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలుచోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని జగన్నాథ్ తెలిపారు. భారీ వర్ష సూచన నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా లోతట్టు- ప్రాంతాల ప్రజలు సురక్షితమైన ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. పిడుగులు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో.. ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదన్నారు. వ్యవసాయ పనులకు వెళ్లిన వారు చెట్ల కింద తలదాచుకోవద్దని సూచించారు. సురక్షితమైన ప్రాంతాల్లో ఉండాలన్నారు.

## తెలంగాణ కోటా యూరియాను ఇవ్వండి

(మొదటి తరువాయి)

కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై కేంద్రం సవితి తల్లిలా వ్యవహరిస్తోందంటూ ఆరోపించారు. తెలంగాణకు రావాల్సిన యూరియా కోసం తమ పార్టీ ఎంపీలు పార్లమెంట్ వద్ద ఆందోళన చేస్తున్నారన్నారు. పార్టీ ఎంపీల ఆందోళనకు ప్రియాంక గాంధీ కూడా మద్దతు పలికారని గుర్తు చేశారు. యూరియా కోసం రైతులు రహదారి పైకి వచ్చి ఆందోళన చేస్తున్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియా వాటా ఇవ్వాల్సిందిగా ఈ సందర్బంగా కేంద్రానికి ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి రావాల్సిన యూరియాను కేంద్రం తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూరియా కోసం రైతులు ఆందోళన చేస్తుంటే బిజెపి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీలో ఉన్నారని విమర్శించారు. కిషన్ రెడ్డి బండి సంజయ్ కి ఇది మంచి పద్ధతి కాదని సూచించారు. యూరియా కోసం సిఎం రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు కేంద్రానికి లేఖ రాశారని తెలియజేశారు. బిజెపి, బిఆర్ఎస్ లోపాయపాకారి ఒప్పందంతో యూరియాను అడ్డుకుంటున్నాయని, కాంగ్రెస్ అభాసుపాలు చేయాలని బిజెపి, బిఆర్ఎస్ కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదని మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు.

### చైనా విదేశాంగ మంత్రితో ప్రధాని భేటీ..

(మొదటి తరువాయి)

కలవడం చాలా సంతోషంగా ఉంది. నిరుడు ఆ దేశ అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో కజాన్‌లో భేటీ అయినప్పటి నుంచి భారత్, చైనాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో పురోగతి కనిపిస్తోంది. ఇరుదేశాలు తమతమ ప్రయోజనాలు, సున్నితమైన విషయాలను పరస్పరం గౌరవించుకుంటూ సాగుతున్నాయి.స్కో సమావేశం సమయంలో తియాంజిన్‌లో జరుగబోయే తదుపరి మా భేటీకోసం ఆతృతగా ఎదురుచూస్తున్నాను. భారత్, చైనాల మధ్య ద్రుఢమైన, నిర్మాణాత్మకమైన బంధాలు ఆసియాలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా శాంతి, సంతోషాల స్థాపనలో కీలకమవుతాయి' అని మోడీ పేర్కొన్నారు. ప్రధానితో భేటీకి ముందు చైనా మంత్రి వాంగ్ భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్, విదేశాంగ మంత్రి జై శంకర్‌తో సమావేశం అయ్యారు.

### 40 అంతస్తుల భవనమంత పొడవైన రాకెట్ నిర్మిస్తున్నాం

(మొదటి తరువాయి)

40 అంతస్తుల భవనం అంత ఎత్తులో ఉంటుందని చెప్పారు. ఈ సంవత్సరం ఇస్రో భారత నావికాదళం కోసం నిర్మించిన టెక్నాలజీ ప్రదర్శన ఉపగ్రహంచ మిలిటరీ కమ్యూనికేషన్ ఉపగ్రహం ‒ ను ప్రయోగించాలని యోచిస్తున్నట్లు నారాయణన్ వెల్లడించారు. ఇది ప్రస్తుత ‒ (రుక్మిణి) ఉపగ్రహాన్ని భర్తీ చేయనుందని వెల్లడించారు. ప్రస్తుతం అంతరిక్షంలో కక్ష్యలో భారత్ 55 ఉపగ్రహాలను కలిగి ఉందని, రాబోయే మూడు-నాలుగు సంవత్సరాలలో ఇది మూడు రెట్లు పెరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ నారాయణ్‌కు గౌరవ డాక్టరేట్‌ని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రదానం చేశారు. భారతదేశ అంతరిక్ష కార్యక్రమానికి నారాయణన్ చేసిన కృషిని ఆయన ప్రశంసించారు.

### సోషల్ మీడియా దుష్ప్రచారాలపై కఠిన చర్యలు

(మొదటి తరువాయి)

రాలేదని అనిత అన్నారు. అమరావతి ముంపునకు గురైందంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని.. సొంత

మీడియాలో విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనిత మాట్లాడారు. అమరావతిపై వైకాపా అనుకూల మీడియా, సోషల్ మీడియాలో మూకుమ్మడిగా దాడి చేస్తున్నారు. ప్రజల్లో అభద్రతాభావం నింపుతున్నారు. రాజధానిగా అమరావతి కొనసాగాలని లక్షలాదిగా మహిళలు బయటకు వచ్చి పోరాడారు. రాజధాని నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఒక్కో ఇటు-కా పేర్చుకుంటూ సీఎం చంద్రబాబు ముందుకెళ్తున్నారు. అది చూసి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడేవారిపై రాజద్రోహం కింద కేసులు పెట్టాలన్నారు. ప్రకాశం బ్యారేజ్‌లో ఒక్క గేటుకు చిన్న రిపేర్ వస్తే రాద్ధాంతం చేశారు. వైకాపా సొంత పత్రికలో రోజుకో నకిలీ వార్త రాస్తున్నారు. మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తిరుపతి జిల్లా గూడూరుకు చెందిన శ్రీకాంత్ ఇప్పటికే నెల్లూరు జైల్లో జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. పెరోల్ ఇచ్చిన వారంలోపు రద్దు చేసి జైలుకు పంపాం. పెరోల్ ఎవరు ఇచ్చారనేదానిపై దర్యాప్తు చేపట్టాం.. చర్యలు తీసుకుంటాం. దీని వెనుక ఏం జరిగిందో.. ఎవరున్నారో పరిశీలిస్తున్నాం. మాజీ సీఎం జగన్ కొందరిని పెంచి పోషించారు. గతంలో ఉన్నట్లే ఇప్పుడు కూడా కొనసాగుతుందని అనుకోవద్దు. అసాంఘిక శక్తులు, ముఠాలు, రౌడీలు జాగ్రత్తగా ఉండాలి. ఇది వైకాపా ప్రభుత్వం కాదు.. కూటమి ప్రభుత్వమని తెలుసుకోవాలి. అసాంఘిక శక్తులను ఎలా అరికట్టాలో సీఎం చంద్రబాబుకు బాగా తెలుసని హోం మంత్రి అన్నారు. 14 నెలల కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు చేపట్టామని.. రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయని చెప్పారామె. వీటిని చూసి ఓర్వలేకనే తప్పుడు ప్రచారాలతో ఎదురుదాడి చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ వైసీపీపై హోమంత్రి అనిత తీవ్ర విమర్శలు చేశారు. అబద్దాలు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. వైసీపీ హయాంలోనూ అవే అవాస్తవాలను ప్రచారం చేశారని దుయ్యబట్టారు. ఉదయం లేచింది మొదలుకొని అమరావతి మునిగిపోయింది అని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అమరావతిలో నిర్మాణాల వద్ద పునాదుల వద్ద కాస్త నీరు చేరవా అని ఆమె ప్రశ్నించారు. నెగిటివ్ యాంగిల్‌లో సోషల్ మీడియాలో ప్రోజెక్ట్ చేయడం దారుణమన్నారు. అమరావతి మహిళా రైతులు నాడు బయటకు వచ్చి పాదయాత్రలు చేసి అమరావతిని నిలబెట్టారని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇప్పుడు మళ్లీ అమరావతిపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారంటూ హోంమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి మునిగిపోతుంది.. పొన్నూరు వైపు నీటిని డైవర్ట్ చేశారని అడ్డదిడ్డంగా మాట్లాడుతున్నారని అనిత ఫైర్ అయ్యారు. ఇలాంటి తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

### అమరావతిపై వైసీపీ విష ప్రచారం

(మొదటి తరువాయి)

పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి నారాయణ మాట్లాడారు. పశ్చిమ బైపాస్ రోడ్డుపై బ్రిడ్జి నిర్మాణంతో కొండవీటి వాగు ప్రవాహానికి ఆటంకం ఏర్పడిందని తెలిపారు. బ్రిడ్జి నిర్మాణ సమయంలో మట్టిని అడ్డు వేసి వదిలేయడంతో వాగు ప్రవాహానికి ఇబ్బందులు వచ్చాయని వివరించారు. అడ్డుగా ఉన్న మట్టిని తొలగించడంతో పాటు- వెస్ట్ బైపాస్ రోడ్డుకు రెండు చోట్ల గండ్లు కొట్టి నీరు వెళ్లేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అది కూడా కేవలం రెండు గ్రామాల పరిధిలో మాత్రమే పొలాల్లో నీరు నిలిచిందని.. మిగతా గ్రామాల్లో వర్షం పడిన కొన్ని గంటల్లోనే నీరు బయటకు వెళ్లిపోయిందని వెల్లడించారు. కొండవీటి వాగు ప్రవాహానికి అడ్డంగా ఉన్న మట్టిని తొలగిస్తున్నామని అన్నారు. కఖ,ఆఉఈ అధికారులు, ఇంజనీర్లు కలిసి కొండవీటి వాగు ప్రవాహానికి అడ్డంగా ఉన్న మట్టిని తొలగించే పనుల్లో ఉన్నారని చెప్పుకొచ్చారు. ఈరోజు రాత్రికి మొత్తం నీరు బయటకు వెళ్లేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రాజధాని అమరావతి మునిగిపోతుందంటు-న్న వారు ఇక్కడికి వచ్చి చూడాలని.. కారణాలు తెలియకుండా మాట్లాడవద్దని హితవు పలికారు. వైసీపీ నాయకులు నోటికొచ్చినట్లు- మాట్లాడితే ప్రజలు సహించరని మంత్రి నారాయణ హెచ్చరించారు.

## సంపాదకీయం

# కేంద్రం యూరియా రాజకీయం !

కొరత,సరఫరాపై కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. బిజెపినేతలు కూడా సమస్యను పరిష్కరించేందుకు సాయం చేయకుండా ఎదురుదాడి చేస్తున్నారు.ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రైతులు పొలాలు వదిలి క్యూలో నిలబడి పోరాటం చేస్తున్నారు. చాలాకాలం తరవాత మళ్లీ యూరియా కోసం క్యూలు కడుతున్నారు. ఇది స్థానిక బిజెపి నేతలకు కనిపించక పోవడం దారుణం. సమస్యలను తెలుసుకుని వారధిగా నిలవాల్సిన స్థానిక బిజెపి నేతలు రాజకీయ విమర్శలకు ప్రాధాన్యం ఇస్తున్నారు.వీరు ప్రజలకోసం పాలిస్తున్నారా లేక,విపక్ష పార్టీలను వేధించేందుకు పాలిస్తున్నారా అన్న అనుమానం కలుగుతోంది. పార్లమెంట్ వేదికగా ఆందోళన చేస్తున్నా పట్టించుకోక పోవడం రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగానే చూడాలి. యూరియా కోసం పార్లమెంట్ ఎదుట రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోని కేంద్రం తీరు క్షంతవ్యం కాదు. ఇది రైతులను మోసించడమే తప్ప మరోటి కాదు. వ్యవసాయరంగంపై సరైన అవగాహన లేని పాలకుల తీరుకారణంగా రైతులు ఆందోళన చెందుతున్నారు. యూరియా ఎంత ఇచ్చాం..ఎంత అవసరం అన్నది కూడా తెలియకుండా విమర్శలతో కాలం గడిపితే నష్టపోయేది రైతులే అని తెలుసుకోవాలి. రైతులకు అసవరమైన ఎరువులు,పురుగుమందులు, విత్తనాల కోసం రోడ్డెక్కకుండా చూడడం ప్రథమం. ఇవి కూడా చేయకుండా కల్లబొల్లి కబుర్లతో కాలం గడిపస్తున్నారు. ప్రకృతి సేద్యం, సేంద్రియ సాగు, జీవ ఎరువుల ముసుగులో రాష్ట్రాల ఎరువుల కేటాయింపులకు కోతలు విధించిందని ఆరోపిస్తున్నారు. ఏటేటా ఐదు నుంచి పది శాతం ఎరువుల వినియోగం పెరుగుతున్నది. దీనిని తగ్గించడానికి ముందు కార్యాచరణ అవసరం. రైతుల్లో చైతన్యం తీసుకుని రావాలి. అలాగే రైతులకు అవసరమైన సేంద్రియ ఎరువులను సిద్ధం చేయాలి. అలాగే సేంద్రియ ఎరువుల ఉత్పత్తిని పెద్ద ఎత్తున చేపట్టాలి. ఇవేవీ చేయకుండా యూరియా కోటాను ఈ మేరకు కుదించడం సరికాదు. కేంద్రం కేటాయింపులు పెంచాల్సిందిపోయి కుదించడటం సేద్యాన్ని, రైతులను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేయడమే కాగలదు. ఖరీఫ్ రైతుకు అదనకు అవసరమైన యూరియా పుట్టని దుస్థితి దాపురించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి తార్కాణం. మరోవైపు ఎరువులపై రైతులకు ఇచ్చే సబ్సిడీని భారంగా భావించిన కేంద్ర బిజెపి ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులను తగ్గిస్తూ వస్తోంది. పర్యావరణం, ప్రజల ఆరోగ్యం కూడా ముఖ్యమే. ఇందుకు ఎరువుల వాడకాన్ని తగ్గించాలి. కానీ అందుకు తగినకార్యాచర ఒకటి తయారు కావాలి. రైతులకు సేంద్రియ ఎరువులు అందుబాటులోకి తీసుకుని రావాలి. ఇవేవి చేయకుండా అమ్మకాలపై ఆంక్షలు పెట్టడం సరికాదు. గతేడాది పదిశాతం కేటాయింపులు తగ్గించిందని ఎపి రైతులు వాపోతున్నారు. ఆంధ్రా రాష్ట్రంలో నిరుడు 39 లక్షల టన్నుల అమ్మకాలు జరగ్గా 35 లక్షల టన్నులకు ఈ ఏడాది కేటాయింపులు కుదించబడ్డాయి. నాలుగు లక్షల టన్నులు తగ్గిపోయాయి. కేంద్రం ఎరువుల కేటాయింపులను తగ్గిస్తే మారు మాట్లాడకుండా కూటమి నేతలు భారాన్ని రైతులపైకి నెట్టేసారు. కేంద్ర మంత్రులు, ఎన్‌డిఎ ఎంపిలు ప్రధాని మోడీని మాటమాత్రం అడగడం లేదు. వ్యవసాయ రాష్ట్రాలైన తెలంగాణ,ఆంధ్రప్రదేశ్‌కు, ఇక్కడి రైతాంగానికి మోడీ ప్రభుత్వం అన్యాయం తలపెట్టినా కూటమి నేతలు, బిజెపి నేతలు, కేంద్రమంత్రులు చోద్యంచూస్తున్నారు. 2024 ఖరీఫ్‌లో ఎ.పి. యూరియా వినియోగం 6.32 లక్షల టన్నులు కాగా 2025లో 6.22 లక్షల టన్నులకు కేటాయింపు తగ్గింది. నెలనెలా కేటాయింపులు, వచ్చినది చూస్తే కోత ఇంకా ఎక్కువే.ఉదాహరణకు జులైలో 3.05 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 2.85 లక్షల టన్నులే వచ్చాయి. ఈ కోతలు ఒక వైపు కొనసాగుతుండగా, గతేడాది ఖరీఫ్‌లో ఎప్పటి కంటే నైరుతి రుతుపవనాలు ఈ మారు మే 26న రాష్ట్రంలోకి ప్రవేశించడంతో సీజన్ నెల రోజులు ముందుకొచ్చింది. రాయలసీమ, మరికొన్ని ప్రాంతాల్లో రైతులు ముందస్తుగా పంటలు సాగు చేయడంతో ఒక్కసారిగా యూరియాకు డిమాండ్ వచ్చింది. ధరలు, తెగుళ్లు, నీటి సదుపాయం ఇత్యాది కారణాలతో రైతులు పంటలను మారుస్తున్నారు. యూరియా డిమాండ్‌కు పంటల సరళిలో చోటు- చేసుకున్న మార్పులు కొంత వరకు కారణం. కేంద్రం కోతలను మేనేజ్ చేసే పనిలో వ్యవసాయశాఖ తలమునకలై ఈ పరిస్థితులను అంచనా వేయలేకపోయింది. ఇవన్నీ కలిసి ఖరీఫ్ రైతును ఎరువుల కోసం రోడ్డెక్కేలా చేన్నాయి. ఎరువులు అందుబాటులో ఉన్నాయని కొరత లేదని ప్రభుత్వం ఎంతగా మభ్యపెట్టాలని ప్రయత్నించినా ఆ ప్రచారంలో నిజం లేదనడానికి పెద్ద పెద్ద క్యూలైన్లలో గంటల కొలది పడిగాపులు పడుతున్న అన్నదాత అవస్థలు కళ్లకుకడుతున్నాయి. సగం జిల్లాల్లో యూరియా, డిఎపి లభ్యత అవసరం కంటే తక్కువగా ఉందని ప్రభుత్వ గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వ లెక్కల్లో పొంతన లేకుండా మాట్లాడుతోంది. మార్క్‌ఫెడ్ వద్ద బఫర్ స్టాక్ అంటున్నా ఎటు తరలుతున్నాయో తెలీదు. ఇదే అదనుగా ప్రైవేటు డీలర్లు బ్లాక్ చేసి అధిక ధరలకు అమ్ముతున్నారు. వేరే ఎరువుకు లింక్ పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వమే పెద్ద ఎత్తున నానో ఎరువులను అంటగట్టడంతో వాటిని వదిలించు కునేందుకు తంటాలు పడుతున్నారు. క్షణాల్లో సమాచారం అందించే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వాట్సాప్, రియల్ -టైం గవర్నెన్స్‌లు, డాష్ బోర్డులు రైతుల యూరియా కష్టాలను ఎందుకు పసిగట్టలేకపోతున్నాయో ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికే తెలియాలి. రైతులకు మేలు చేసే విధంగా వ్యవసాయశాఖతో పని చేయించాలి. తెలంగాణకు మొత్తం 9 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 3 నుంచి 4 లక్షల టన్నుల యూరియా మాత్రమే ఇచ్చినట్లు ఎంపిలు ఆరోపించారు. ఫెర్టిలైజర్స్ పార్లమెంటరీ కమిటీ- ఛైర్మన్ క్రితీ ఆజాద్‌ను సోమవారం ఎంపీలు అంతా కలిసి ఈ అంశంపై వివరించినట్లు- చెప్పారు.కూటమి ప్రభుత్వాలున్న రాష్ట్రాలకు యూరియా పంపుతూ.. విపక్ష పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలపై వివక్ష చూపిస్తున్నట్లు ఆరోపించారు.

# ఇసిఐ, బిజెపిల మధ్య కొనసాగుతున్న భాగస్వామ్యం

**పాట్నా ప్రజా స్వేచ్ఛ**

ఓటర్ అధికార్ యాత్రలో మూడోరోజు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ భారత ఎన్నికల సంఘం (ఇసిఐ)పై దాడి కొనసాగించారు. ఇసిఐ బిజెపితో భాగస్వామ్యం కలిగి ఉందని అన్నారు. మంగళవారం ఉదయం పునామా నుండి యాత్రను తిరిగి ప్రారంభించారు. మార్గం మధ్యలో వజీర్‌గంజ్‌లో పాఠశాల పిల్లలను కలిశారు. అనంతరం నవాడలోని భగత్‌సింగ్ చౌక్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. బిజెపి, ఇసిఐల మధ్య భాగస్వామ్యం కొనసాగుతోందని, వారిరువురు కలిసి ఓట్లను దొంగిలిస్తున్నారని మండిపడ్డారు. రాజ్యాంగ కల్పించిన ఓటు హక్కును మోడీ, అమిత్‌షాలు ఇసితో కలిసి లాక్కుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర, హర్యానా, మధ్యప్రదేశ్‌లలో ఎన్నికల కమిషన్‌తో కలిసి బిజెపి ఓట్లను దొంగిలిచిందని అన్నారు. లోక్‌సభ మరియు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల మధ్య ఇసిఐ సుమారు కోటి మంది కొత్త ఓటర్లను సృష్టించిందని అన్నారు. ఈ కోటి మంది ఎవరు అని తాము ప్రశ్నించినపుడు ఇసిఐ వద్ద ఎలాంటి సమాధానం లేదని అన్నారు. వీడియో ఫుటేజీలకోసం డిమాండ్ చేసినపుడు వారు, చట్టాన్ని మార్చారని అన్నారు. ఇప్పుడు బీహార్‌లో ఎస్ఐఆర్ ముసుగులో, బిజెపి, ఇసి ఓట్లను దొంగిలిస్తున్నాయని, ఓట్ల చోరీ నుండి వారిని తప్పించుకోనివ్వమని



అన్నారు. ఓట్ల చోరీ గురించి మాట్లాడుతూ.. ముందుగా ఓటరు కార్డులను తీసివేస్తామని, తర్వాత రేషన్ కార్డులు , భూములను లాక్కుంటామని, వాటిని అదానీ, అంబానీలకు బహుమతిగా ఇస్తామని అన్నారు. ఈ దేశం కొంతమంది పారిశ్రామిక వేత్తల సొంతం కాదని, యువత, రైతులు, చిన్న వ్యాపారులదని అన్నారు. కానీ ఇక్కడ ప్రతీ నిర్ణయమూ వ్యాపారవేత్తల కోసమే జరుగుతోందని మండిపడ్డారు. ఈ పరిస్థితులను మార్చడానికి మనమంతా ఐక్యం కావాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా స్థానిక రైతు సుబోధ్ కుమార్ మాట్లాడుతూ.. 2024 లోక్‌సభ ఎన్నికల్లో తాను ఓటు వేశానని, ఎస్ఐఆర్ తర్వాత ప్రచురించిన ముసాయిదా ఓట్ల జాబితాలో తన పేరును తొలగించారని అన్నారు. తాను లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ ఏజెంటుగా కూడా వ్యవహరించానని అన్నారు.లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేసి, ముసాయిదా ఓటర్ల జాబితా నుండి పేర్లు తొలగించబడిన ఓటర్లు చాలామంది ఉన్నారని అన్నారు.రాహుల్ వ్యాఖ్యలకు ఆర్‌జెడి నేత, బీహార్ మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వీయాదవ్ మద్దతు పలికారు. బిజెపితో కలిసి ఇసి ఓట్లను లాక్కుంటుందని అన్నారు. చాలామంది ఓటర్ల పేరును తొలగించారని, బతికి ఉన్న వారిని చనిపోయినట్లు పకటించారని మండిపడ్డారు. 20 ఏళ్లుగా రాష్ట్రాన్ని పాలిస్తున్న ఖత్రా సర్కార్ (చెత్త ప్రభుత్వం)కి బీహార్ ప్రజలు గుణపాటం చెబుతారని అన్నారు. తన మామ నితీష్‌కుమార్ అపస్మారక స్థితిలో ఉన్నారని, బీహార్‌ను నియంత్రించలేకపోతున్నారని అన్నారు. బీహార్ అభివృద్ధిలో వేగాన్ని పెంచి, మహాఘట్బంధన్‌కు మద్దతు ఇవ్వడం ద్వారా ప్రస్తుత నితీష్‌కుమార్ ప్రభుత్వాన్ని కూల్చివేసే సమయం ఆసన్నమైందని అన్నారు. కొత్త దార్శనికత కలిగిన యువకులమని, బీహార్‌ను నిర్మించడానికి అన్ని వర్గాల ప్రజలను ఐక్యం చేస్తామని అన్నారు. ప్రధాని మోడీ బీహార్ యువతను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానిగా చేయాలని ప్రజలను కోరారు. త్వరలో ఎన్నికలు జరగనున్న బీహార్‌లో ఓటర్ల జాబితా నుండి నిజమైన ఓటర్ల పేర్లను తొలగించడానికి కుట్ర జరుగుతోందని వికాస్‌షీల్ ఇన్సాన్ పార్టీ (విఐపి) చీఫ్ ముఖేష్ సహాని మరియు సిపిఐ(మార్క్సిస్ట్-లెనినిస్ట్) ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య అన్నారు.

## ఆశారాం బాపూకు తాత్కాలిక బెయిల్ పొడిగింపు



**గాంధీనగర్ ప్రజా స్వేచ్ఛ**

స్వయంప్రకటిత దేవుడు ఆశారాం బాపూకు మంజూరు చేసిన తాత్కాలిక బెయిల్‌ను గుజరాత్ హైకోర్టు మంగళవారం సెప్టెంబర్ 3 వరకు పొడిగించింది. ఆగస్ట్ 21న ముగియనున్న తాత్కాలిక బెయిల్‌ను సెప్టెంబర్ 3 వరకు పొడిగిస్తూ జస్టిస్ ఇలేష్ వోరా, జస్టిస్ పి.ఎం.రావల్‌లతో కూడిన డివిజన్ బెంచ్ తీర్పునిచ్చింది. ఆ తర్వాత కేసును విచారించనున్నట్లు ప్రకటించింది. మరో అత్యాచార కేసులో ఆశారం దాఖలు చేసిన మధ్యంతర బెయిల్ పిటిషన్‌ను రాజస్థాన్ హైకోర్టు ఆగస్ట్ 29న విచారించనుంది. కోర్టు ఆదేశాల మేరకు సోమవారం ఆశారం అహ్మదాబాద్‌లోని ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు సమాచారం. 2013 అత్యాచారం కేసులో దోషిగా తేలిన ఆశారాం బాపూకి గాంధీనగర్ కోర్టు జీవిత ఖైదు విధించిన సంగతి తెలిసిందే. వైద్యకారణాలతో ఆగస్ట్ 21 వరకు ఆశారాంకు మధ్యంతర బెయిల్‌ను పొడిగిస్తున్నట్లు గుజరాత్ కోర్టు గతంలో ఆదేశించింది. ఆరోగ్యం క్షీణిస్తున్నందున తాత్కాలిక బెయిల్ కోసం గుజరాత్ హైకోర్టును ఆశ్రయించవచ్చని జులై 30న సుప్రీంకోర్టు ఆదేశించింది.

## కరణ్ థాపర్, సిద్ధార్థ వరదరాజన్‌పై దేశద్రోహం కేసు..

### - ఖండించిన జర్నలిస్టు సంఘాలు



**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**

ద వైర్ మీడియా సంస్థకు చెందిన సీనియర్ జర్నలిస్టులు సిద్ధార్థ వరదరాజన్, కరణ్ థాపర్‌పై అస్సాంలో దేశద్రోహం కేసు నమోదు అయ్యింది. క్రైం బ్రాంచ్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడం పట్ల జర్నలిస్టు సంఘాలు విస్మయం వ్యక్తం చేశాయి. భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 152 కింద ఆ జర్నలిస్టులపై దేశద్రోహం కేసు నమోదు చేశారు. ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా, ఇండియన్ వుమెన్ ప్రెస్ కార్ప్స్ సంఘాలు ఆ ఎఫ్ఐఆర్ పట్ల విముఖత వ్యక్తం చేశాయి తమ మీడియా జర్నలిస్టులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం రెండు నెలల్లో రెండోసారి అని ద వైర్ సంస్థ పేర్కొన్నది. గౌహతికి చెందిన క్రైం బ్రాంచ్ పోలీసులు ప్రతీకార చర్యగా జర్నలిస్టులపై కేసు పెట్టినట్లు జర్నలిస్టు సంఘాలు ఆరోపించాయి. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తేదీ ఆ సమన్లలో లేదు. ఎటువంటి నేరానికి పాల్పడ్డారో కూడా ఆ ఎఫ్ఐఆర్‌లో చెప్పలేదు. ఆగస్టు 14వ తేదీన ద వైర్ ఆఫీసుకు సమన్లు అందినట్లు తెలుస్తోంది. అయితే ఆగస్టు 18వ తేదీన కూడా ఇదే రకరమైన సమన్లు థాపర్ పేరిట వచ్చాయి.ఆగస్టు 22వ తేదీన గౌహతిలోని పాన్‌బజార్ క్రైం బ్రాంచ్ స్టేషన్‌కు రావాలని పేర్కొన్నారు. ఒకవేళ రాకుంటే అరెస్టు చేసే అవకాశాలు ఉన్నట్లు ఆ నోటీసులో తెలిపారు. పాకిస్థాన్‌తో జరిగిన పోరులో భారతీయ వైమానిక దళం యుద్ధ విమానాలు కోల్పోయిన అంశంపై రాసిన కథనం విషయంలో జర్నలిస్టు వరదరాజన్‌పై కేసు నమోదు అయినట్లు తెలుస్తోంది.

## మెటాకు బ్రెజిల్ ప్రభుత్వం కీలక ఆదేశం




**న్యూఢిల్లీ, ప్రజా స్వేచ్ఛ**

లైంగిక అసభ్యకరమైన వ్యాఖ్యలతో కూడిన చాట్‌బాట్‌లను తొలగించాలని బ్రెజిల్ ప్రభుత్వం మెటాను కోరినట్లు అటార్నీ జనరల్ కార్యాలయం (ఎజియు) తెలిపింది. చిన్నారుల భాష మరియు రూపాన్ని కలిగి ఉన్న ప్రొఫైల్‌లను అనుకరించే మరియు లైంగికంగా అసభ్యకరమైన సంభాషణల్లో పాల్గొనేందుకు అనుమతించే ఎఐ రోబోట్‌లను మెటా వెంటనే తొలగించాలని బ్రెజిల్ ప్రభుత్వం కోరినట్లు ఎజియు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొంది.ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ మరియు వాట్సప్‌ల వంటి మెటా ప్లాట్‌ఫామ్‌ల వినియోగదారులు కంపెనీ జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, (ఎఐ) స్టూడియోను వినియోగించి ఇటువంటి బాట్‌లను సృష్టించే అవకాశం ఉంది. ఇటువంటి బాట్‌ల విస్తరణను గతవారం మెటాకు పంపిన నోటీసులో ఖండించింది. ఇవి పిల్లల్లో శృంగారాన్ని ప్రోత్సహిస్తున్నాయని పేర్కొంది. మైనర్లుగా నటిస్తున్న బాట్‌లతో లైంగిక సంభాషణలకు సంబంధించిన పలు ఉదాహరణలను నోటీసులో ప్రస్తావించింది.

## సోషల్ మీడియాలో లైకులు, కామెంట్లతో మనిషి విలువను కొలువద్దు

### -ఐశ్వర్యారాయ్

**న్యూఢిల్లీ, ప్రజా స్వేచ్ఛ**



బాలీవుడ్‌కు చెందిన ప్రముఖ నటి ఐశ్వర్య రాయ్ సోషల్ మీడియా వినియోగంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత సమాజంపై సామాజిక మాధ్యమాల ప్రభావం మితిమీరిపోతోందని, గుర్తింపు కోసం దానిపై ఆధారపడటం సరైన పద్ధతి కాదని ఆమె అన్నారు. ప్రజలు ఆత్మవిశ్వాసం కోసం సోషల్ మీడియా వైపు చూడటం తనను ఆందోళనకు గురిచేస్తోందని చెప్పారు.ఈ సందర్భంగా ఐశ్వర్య మాట్లాడుతూ.. 'సోషల్ మీడియాలో వచ్చే లైకులు, కామెంట్లు, షేర్ల ఆధారంగా మన విలువను అంచనా వేసుకోవద్దు. నిజమైన గుర్తింపు మనలోనే ఉంటుంది తప్ప, ఆన్‌లైన్ వేదికల్లో వెతికితే దొరకదు. సామాజిక మాధ్యమాలు, సమాజం నుంచి వచ్చే ఒత్తిడి రెండూ ఒకటే. ఆత్మగౌరవం కోసం అక్కడ వెతకడం వృథా ప్రయాస' అని అన్నారు. ఒక తల్లిగా ఈ ధోరణి తనను తీవ్రంగా కలవరపెడుతోందని ఐశ్వర్య తన ఆవేదనను పంచుకున్నారు. 'ఈ రోజుల్లో వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాకు బానిసలుగా మారుతున్నారు. ఈ వ్యసనం నుంచి బయటపడాల్సిన అవసరం ఎంతైనా ఉంది' అని ఆమె పేర్కొన్నారు. ఐశ్వర్య చేసిన ఈ వ్యాఖ్యలపై నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

## నీట్ పీజీ-2025 ఫలితాలు విడుదల

**న్యూఢిల్లీ, ప్రజా స్వేచ్ఛ**

ఎండీ, ఎంఎస్ సహా వివిధ రకాల పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ ప్రోగ్రామ్స్‌లో ప్రవేశం కల్పించే 'నీట్ పీజీ-2025' పరీక్షా ఫలితాలు మంగళవారం వెలువడ్డాయి. నీట్ పీజీ పోర్టల్, NBEMS, natboard. edu.in వెబ్‌సైట్‌ల నుంచి అభ్యర్థులు తమ వ్యక్తిగత ఫలితాల్ని, ఓవరాల్ ర్యాంక్‌ను నేరుగా పొందవచ్చునని ది నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఇన్ మెడికల్ సైన్స్ (ఎన్‌బీఈఎంఎస్) తెలిపింది.జనరల్ లేదా ఈడబ్ల్యూఎస్ క్యాటగిరీకి-276 మార్కులు, జనరల్ పీడబ్ల్యూబీడీ-255, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ-255 మార్కులను కటాఫ్‌గా ఎన్‌బీఈఎంఎస్ పేర్కొన్నది. అడ్మిషన్ పొందేందుకు దీనిని కనీస అర్హతగా తెలిపింది. నీట్ పీజీ పరీక్షను ఆగస్టు 3న నిర్వహించారు.

# 16వ నెంబర్ జాతీయ రహదారి పై ప్రమాదాల నివారణకు చర్యలు

**– ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**–ప్రధానంగా జేవిఆర్ సెంటర్ వద్ద బ్రిడ్జి ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అథారిటీని డిమాండ్**



ప్రజా స్వేచ్ఛ
**కాకినాడ జిల్లా జగ్గంపేట ఆగస్టు 19**
స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మీడియా సమావేశంలో మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో 16వ నెంబర్ జాతీయ రహదారి గండేపల్లి మండలం మురారి నుండి కిర్లంపూడి మండలం సోమవారం వరకు విస్తరించి ఉందని ఈ రహదారి వల్ల మన ప్రాంతం అభివృద్ధి చెందడంతో పాటు రోడ్డు గడచిన కాలంలో 30 వేల ప్రమాదాలు ఆ ప్రమాదాల వల్ల ఐదు వేలకు పైగా ప్రజలు చనిపోతున్నారని,ముఖ్యంగా 2003 వ సంవత్సరంలో నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణంలో గండేపల్లి వద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణాన్ని ఒక వ్యక్తి నిలుపుదల చేసినందు వలన అదే వ్యక్తి కుటుంబం లో తర్వాత కాలంలో అదే చోట 11 మంది రోడ్డు ప్రమాదంలో మరణించారని అన్నారు. ముఖ్యంగా జేవిఆర్ సెంటర్లో రోజు ప్రమాదాలను బారిన పడి అనేక మంది చనిపోతున్నారని కొద్ది రోజుల కిందట బలబద్రపురం గ్రామానికి చెందిన వ్యక్తి కూడా చనిపోవడం జరిగిందని, జేవిఆర్ సెంటర్ దాటిన తర్వాత వే బ్రిడ్జి వద్ద అండర్ పాస్ బ్రిడ్జి త్వరీత గతిన పూర్తిచేసి,ప్రమాదాలు నివారించేందుకు నేషనల్ హైవే అథారిటీ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ముఖ్యంగా జగ్గంపేట ఫ్లై ఓవర్ బ్రిడ్జికి అటు ఇటు ఉన్న సర్వీస్ అప్రోచ్ రోడ్లు డబల్ రోడ్లుగా విస్తరించి ట్రాఫిక్ జామ్ ను తగ్గించాలని అన్నారు.ఈ విషయంపై నేషనల్ హైవే అథారిటీ వారు తక్షణం స్పందించాలని అదేవిధంగా కేంద్రమంత్రి నితిన్ గత్కారికి,ముఖ్యమంత్రి చంద్రబాబు కి వినతి పత్రం అందజేస్తామని అదేవిధంగా సమస్య పరిష్కారానికి కృషి చేయాలని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు,జీను మణిబాబు,కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి,కుంచే తాతాజీ,బద్ది సురేష్, పిలా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# డీప్ ఫేక్, సైబర్ భద్రతపై గీతంలో కార్యశాల లాంఛనంగా ప్రారంభించిన ఐఐటీ



**ప్రజా స్వేచ్ఛ పటాన్ చేరు ప్రతినిధి**
గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం (సీఎస్ఈ) ఆధ్వర్యంలో 'సైబర్ భద్రతలో డీప్ ఫేక్ బెదిరింపులు: గుర్తింపు, నివారణ, నైతిక సవాళ్లు' అనే అంశంపై రెండు వారాల (12 రోజుల) అధ్యాపక వికాస కార్యక్రమాన్ని (ఎఫ్ డీపీ) నిర్వహిస్తున్నారు. అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) శిక్షణ, అభ్యాసం (ఏటీఏఎల్) అడ్వాన్స్ డ్ పథకం కింద ఏర్పాటు చేసిన ఈ కార్యశాలను ఐఐటీ హైదరాబాదు ప్రొఫెసర్ డాక్టర్ నరహరి శాస్త్రి లాంఛనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాథమిక పరిజ్ఞానంలో భారతీయుల శక్తి, సామర్థ్యాలను ప్రముఖంగా ప్రస్తావించారు. డిజిటల్ యుగంలో ముందుకు సాగడానికి కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషిన్ లెర్నింగ్, పెద్ద భాషా నమూనాలు (ఎల్ఎల్ఎం) వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికలను మనం స్వీకరించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఇప్పటికే మనం పారిశ్రామిక విప్లవం, ఆటోమేషన్ వంటి వాటిని అందిపుచ్చుకోలేకపోయామని, కానీ ఈసారి అది పునరావృతం కాకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న వారంతా వినూత్న విధానాలను అవలంబించాలని ప్రోత్సహించారు. ప్రతిభను పెంపొందించుకోవాలని, బోధనతో పరిశోధనను అనుసంధానించాలని, సురక్షితమైన డిజిటల్ విధానాన్ని నిర్మించడంపై దృష్టి పెట్టాలని అధ్యాపకులకు డాక్టర్ నరహరి శాస్త్రి సూచించారు ఇంత మంచి కార్యశాల నిర్వహణ బాధ్యతను తమపై ఉంచినందుకు గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు ఏఐసీటీఈకి కృతజ్ఞతలు తెలియజేశారు. మనం (భారతీయులు) ఎవరికీ తీసిపోమని, జ్ఞాన ఉత్పత్తి, సాంకేతిక ఆవిష్కరణలలో ముందుండి ప్రపంచాన్ని ఏలాలని ఆయన అభిలషించారు. సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని గీతంకు తీసుకొచ్చేందుకు కృషిచేసిన అధ్యాపక బృందాన్ని ప్రశంసించారు. కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ అక్కలక్ష్మి తన స్వాగతోపన్యాసంలో అతిథులను ఆహ్వానించారు. ఐఐటీ హైదరాబాదు, ట్రిబుల్ ఐటీ, హైదరాబాదు విశ్వవిద్యాలయం, ఐబీఎం, గూగుల్, టెక్ మహీంద్రా, ఇతర ఐటీ సంస్థల నుంచి ప్రముఖ వక్తలు ఈ రెండు వారాల కార్యశాలలో పాల్గొంటారని తెలియజేశారు ఆగస్టు 30 వరకు కొనసాగనున్న ఈ అధ్యాపక వికాస కార్యక్రమంలో డీప్ ఫేక్ బెదిరింపుల పెరుగుతున్న ముప్పుకు వ్యతిరేకంగా సైబర్ భద్రతను బలోపేతం చేయడంపై ఇందులో పాల్గొనేవారికి విలువైన అంతర్దృష్టులను అందించనున్నారు.

# దసరా సెలవుల తేదీలు వచ్చేశాయ్..!



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి




**న్యూఢిల్లీ, ప్రజా స్వేచ్ఛ**
అటు.. ఏపీలో తిరుపతిలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు, ఇంద్రకీలాద్రి శరన్నవరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా ఈ సమయంలో ఘనంగా జరుగుతాయి. అయితే.. ఎప్పటి లాగే ఈ ఏడాది కూడా విద్యాశాఖ దసరా సెలవులను ప్రకటించింది. నిరుటితో పోల్చితే ఈ ఏడాది కాస్త ముందుగానే రానున్న దసరా సెలవుల సంఖ్య కూడా ఈసారి ఎక్కువగానే ఉంది. ఇక తేదీల విషయానికి వస్తే.. తెలంగాణలో సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 3 వరకు.. మొత్తం 13 రోజుల పాటు ప్రభుత్వ పాఠశాలలకు దసరా సెలవులను ప్రకటించారు. అటు..ఆంధ్రప్రదేశ్లో సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 2 వరకు దసరా సెలవులు ఇవ్వనున్నారు.ఆంధ్రప్రదేశ్లో కంటే తెలంగాణలో రెండు రోజులు ఎక్కువగా సెలవులు రానున్నాయి. మొత్తంగా దసరాకు తెలంగాణలో 12 రోజులపాటు, ఉండనున్నాయి. ఆంధ్రప్రదేశ్లో 10 రోజులు సెలవులు ఇవ్వనున్నారు. తెలంగాణలో దసరా సెలవులు అక్టోబర్ 3తో ముగుస్తాయి. 4వ తేదీ విద్యాసంస్థలు పనిచేస్తాయి. కానీ, మర్నాడు.. అంటే అక్టోబరు 5వ తేదీ నాడు మిలాన్ ఉన్ నబీ సెలవు ఉంటుంది. అటు.. ఆంధ్రప్రదేశ్ లోని క్రైస్తవ విద్యాసంస్థలకు దసరా సెలవులు ప్రత్యేకంగా ప్రకటించారు. ఈ విద్యాసంస్థలకు సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 2 వరకు మాత్రమే ఉండనున్నాయి. ఈ షెడ్యూల్ ఆ పాఠశాల విద్యార్థులతో పాటు సిబ్బందికి కూడా వర్తిస్తుంది.

# ఫతేనగర్ డివిజన్‌లో టిపిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్ పర్యటన

–వర్షాల కారణంగా నష్టపోయిన బాధితులకు బండి రమేష్ పరామర్శ



**కూకట్‌పల్లి, ప్రజా స్వేచ్ఛ**
గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చాలా ప్రాంతాల్లో కొన్ని నివాసాలు దెబ్బతిన్నాయి.కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్ డివిజన్ ప్రభాకర్ రెడ్డి నగర్ లో చంద్రకళ అనే మహిళ ఇల్లు పాక్షికంగా ధ్వంసం అయింది ఈ ఇంటిని టిపిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ మంగళవారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.బాధిత మహిళను వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఇంటి పునర్నిర్మాణం కోసం ఇందిరమ్మ ఇంటి పథకంలో ఆర్థిక సహాయం చేయనున్నట్టు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు,తూము వేణు,బాకీ,తూము సంతోష్, మేకల రమేష్,గోవిందు, నాగరాజు,భాస్కర్,సోను, మేఘనాథ్,శ్రావణ్, వాసు పాల్గొన్నారు

# బంగారు,వెండి పతకాలు సాధించిన నాగోల్,శ్లోక ది గ్లోబల్ స్కూల్ విద్యార్థులు



**ప్రజా స్వేచ్ఛ నాగోల్ ఆగస్టు 19**
శ్లోక ది గ్లోబల్ స్కూల్ – నాగోల్ మా విద్యార్థులు ప్రతిష్టత్మాకేయినా ఇండో నేపాల్ కరాటే ఛాంపియన్ షిప్ లో పాల్గొని బి.ఆధ్య 6వ తరగతి బంగారు పతకం బి. రిత్విక్ 6 వ తరగతి వెండి పతకం కరాటే లో సాధించడం మా పాఠశాలకు గర్వకారణం ఈ విజయానికి మార్గదర్శకుడైనా కోచ్ సతీష్ అలాగే విజయం సాధించిన మా విద్యార్థులను చైర్మన్ పి.జైపాల్ రెడ్డి ప్రిన్సిపాల్ అండ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అంజన శ్రీ మరియు వైస్ ప్రిన్సిపాల్ జయ అభినందించారు.వారి కృషి, క్రమశిక్షణ,పట్టుదాలతో పాటు కోచ్ శిక్షణ,తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారం ఈ విజయానికి కారణమాయ్యాయి.ఈ విజయం ద్వారా విద్యలోనే కాకుండా క్రీడలు మరియి సహపాఠ్య కార్యక్రమంలో అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచే వేదికగా శ్లోక ది గ్లోబల్ స్కూల్ నిలుస్తుందిని మరోసారి రుజుయినది.మా ప్రతిభవంతులైన విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ,భవిష్తులో మరెన్నో విజయాలు సాధించాలని కోరుకుంటున్నాం.

# ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి


–ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**ప్రజా స్వేచ్ఛ పటాన్ చేరు ప్రతినిధి**
పటాన్చెరు నియోజకవర్గంలోని ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని.. ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ పటాన్చెరు వారి ఆధ్వర్యంలో పటాన్చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఫోటోగ్రాఫర్లకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఫోటోగ్రఫీ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకున్నప్పుడే మనుగడ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు అనిల్, ప్రధాన కార్యదర్శి లక్ష్మారెడ్డి, మాజీ అధ్యక్షులు కృష్ణ యాదవ్, ప్రతినిధులు శంకర్, మహిపాల్ రెడ్డి, పవన్, సునీల్, అనిల్, సాగర్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# కట్ట మైసమ్మ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం..

మక్తా గ్రామస్తులు..



ప్రజా స్వేచ్ఛ
**శేరి లింగంపల్లి ప్రతినిధి(అశోక్)**
శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల మియాపూర్ డివిజన్ పరిధిలోనీ మక్త మహబూబ్ పేట్ గ్రామ శివారులో గల మిదికుంట చెరువు కట్ట మైసమ్మ ఆలయాన్నీ అభివృద్ధి చేస్తామని మక్త గ్రామస్థులు సమావేశం ఏర్పాటు చేసి ఏకమై ముక్త కంఠం తో తెలిపారు. మంగళవారం రోజు గ్రామస్థులందరూ కలిసి ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించారు.త్వరలో ఆలయ అభివృద్ధ కమిటీనీ ఏర్పాటు చేసి, కమిటీ ద్వారా సమష్టి నిర్ణయాలు తీసుకొని ఆలయ అభివృద్ధితో పాటుగా మన సంస్కృతి, సంప్రదాయ పండుగలు నిర్వహిస్తూ, భక్తులకు కావాల్సిన అన్ని మౌళిక వసతులు కల్పిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# మెదక్ జిల్లాలో భారీ వర్షాలు

– ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ రాహుల్ రాజ్





**ప్రజా స్వేచ్ఛ మెదక్ జిల్లా ప్రతినిధి**

గడచిన 48 గంటల్లో మెదక్ జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిశాయి. వర్షాల ప్రభావంతో లో లైన్ రోడ్లు, కల్వర్టులు, కాజ్‌వేల్లో వరద ఉధృతి పెరగడంతో భద్రత చర్యలు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. జిల్లా ప్రస్తుతం ఆరెంజ్ అలర్ట్‌లో ఉందని, ప్రజలు దూర ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించారు. సింగూర్ ప్రాజెక్టు నీటిమట్టం పెరుగుతుండగా, ఇప్పటికే 43 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేసినట్లు తెలిపారు. తాజాగా కౌడిపల్లి మండలం తునికి గ్రామంలో వర్షానికి కూలిన ఇంటిని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఊర చెరువును అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా, పాత ఇండ్లలో నివసించే వారిని ముందుగా గుర్తించి పునరావాసం కల్పించామని తెలిపారు. ప్రజలు అధైర్యపడకుండా అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచించారు. ఈ పరిశీలనలో భాగంగా సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయాల్లో మొబైల్ ఫోరెన్సిక్ వాహనం ప్రారంభం



**ప్రజా స్వేచ్ఛ మెదక్ జిల్లా**



తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ విభాగం, మెదక్ జిల్లా పోలీసులకు నూతనంగా మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని అందజేసింది. ఈ వాహనాన్ని మంగళవారం జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు మంగళవారం, పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ అధునిక వాహనంతో నేరస్థల నుండి సాక్ష్యాధారాలను సేకరించడం మరింత సులభతరం అవుతుందని తెలిపారు. ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్ అధికారులు, ఇతర సిబ్బంది వాహనంలో ఉన్న పరికరాలను ఉపయోగించి రక్తమరకలు, వ్రేలిముద్రలు, ఇతర 14 రకాల సాక్ష్యాధారాలను సేకరించి, ప్రాథమిక పరీక్షలు నిర్వహించి దర్యాప్తు అధికారికి అందజేస్తారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ, ఎస్. మహేందర్, డియస్పీ రంగా నాథ్, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ మధు సుధన్ గౌడ్, మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మంజీరా నదిలో నీటి ప్రవాహం పెరుగుతుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-జిల్లా ఎస్పీ హెచ్చరిక



**ప్రజా స్వేచ్ఛ మెదక్ జిల్లా ప్రతినిధి**

భారీ వర్షాలు మరియు సింగూర్ గేట్లు ఎత్తడం వల్ల మంజీరా నదిలో నీటి ప్రవాహం తీవ్రంగా పెరిగింది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, మంగళవారం ఘనాపూర్ అనకట్ట ప్రాంతం, వనదుర్గమాత ఆలయం వద్ద నదిని పరిశీలించారు. సేఫ్టీ బారికేడ్లు, రక్షణ చర్యలపై సమీక్ష జరిపారు.

నదిలోకి దిగడం, సెల్ఫీలు తీయడం, చేపలు పట్టేందుకు ప్రయత్నించడం వంటి చర్యలు ప్రమాదకరమని ప్రజలను హెచ్చరించారు. ప్రజలు నది దరి చేరవద్దని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ పరిశీలనలో భాగంగా సంబంధిత అధికారిలు పాల్గొన్నారు.

# జీవితంలో మధుర జ్ఞాపకాలు గుర్తుకు తెచ్చేదే ఫోటోగ్రఫీ

-జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య
-సంగారెడ్డి కలెక్టరేట్లో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**ప్రజా స్వేచ్ఛ సంగారెడ్డి ప్రతినిధి**

మన జీవితంలోని మధుర జ్ఞాపకాలను ఎప్పటికీ భద్రపరిచేది ఫోటోగ్రఫీ మాత్రమేనని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సంగారెడ్డి కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ కార్యక్రమ సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య మాట్లాడుతూ... గతంతో పోల్చితే ఫోటోగ్రఫీలో అనేక మార్పులు వచ్చాయన్నారు. ఫోటోగ్రఫీ కొత్త టెక్నాలజీ, ఫ్యాషన్ ప్రతిబింబం, జీవితకాల జ్ఞాపకాల అద్దం ఫోటోగ్రఫీ అన్నారు. ఒక ఫోటో అనేది కేవలం చిత్రం మాత్రమే కాదు, అది సమాజంలోని అనేక కోణాలను మనముందుంచుతుందని అన్నారు . ఒకే ఫ్రేమ్‌లో భావాలను వ్యక్తపరచగల శక్తి ఫోటోగ్రఫీ కే ఉంది. సమాజంలో జరుగుతున్న సంఘటనలకు ఫోటో ఒక సజీవ సాక్ష్యం. కొత్త టెక్నాలజీ సహకారంతో ఈ కళ మరింత విస్తరించింది. ప్రతి చిత్రంలో ఒక ఫ్యాషన్, ఒక సృజనాత్మకత ప్రతిఫలిస్తుందని తెలిపారు. అదేవిధంగా, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఫోటోగ్రఫీ వర్క్‌షాప్‌లు నిర్వహించి, వారికి ఫోటోగ్రఫీ లో మెలకువలు నేర్పి శాస్త్రీయ దృక్పథం పెంపొందించే ప్రయత్నాలు చేయాలని సూచించారు ఈ సందర్భంగా టి.జి.ఐ.ఐ.సి చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ... ఫోటోగ్రఫీ జర్నలిజం ద్వారా ప్రజల్లో చైతన్యం పెరుగుతోంది. ఒక ఫోటో మనసులను కదిలించే శక్తిని కలిగి ఉంటుంది. విపత్తుల సమయంలో బాధితుల పరిస్థితిని ప్రతిబింబించే చిత్రాలు ప్రజలలో స్పందన కలిగించి సహాయం అందించేందుకు ప్రేరేపిస్తాయి. ఫోటోగ్రఫీ కేవలం కళ మాత్రమే కాదు, అది సమాజానికి అద్దం. ప్రతి జ్ఞాపకాన్ని శాశ్వతం చేసే శక్తి ఫోటోకే ఉంది అని పేర్కొన్నారు సిగాచి పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాద సమయంలో కార్మికులకు సహాయక చర్యలు అందించడంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గారు ప్రత్యక్షంగా ఒక కార్మికురాలిగా పనిచేసి వారికి అండగా నిలిచారని టి.జి.ఐ.ఐ.సి చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి ఈ సందర్భముగా గుర్తుచేశారు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ అనేది ఒక విలువైన సామాజిక సాధనం. ఇది సమాజాన్ని కదిలించే శక్తిని కలిగి ఉంది. ప్రతీ సంఘటనను చరిత్రలో నిలబెట్టే మహత్తరమైన పాత్ర పోషిస్తుందని, కొత్త టెక్నాలజీ, ఫ్యాషన్ మిళితంగా ఒక ఫోటో జీవితంలో ఎన్నో జ్ఞాపకాలను తిరిగి గుర్తు చేసే శక్తిని కలిగి ఉందని అన్నారు. అంతకుముందు జిల్లా ఫోటోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ను వీరు సందర్శించి, అక్కడ ప్రదర్శించిన చిత్రాలను అభినందించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు )చంద్రశేఖర్ ,టి జి ఓ జిల్లా అధ్యక్షులు వైద్యనాథ్ ,టి యు డబ్లు జె రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫైజల్ ,టి యు డబ్లు జె జిల్లా అధ్యక్షులు యాదగిరి, జిల్లా ఫోటోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షులు ఆరీఫ్,జనరల్ సెక్రిటర్ సత్యం ,వివిధ జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు , పాత్రికేయులు , ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు .

## చెక్ డ్యామ్ లను, చెరువును సందర్శించిన వెలటూర్ గోపాల సముద్రానికి సందర్శించిన బిఆర్ఎస్ నాయకులు.

మాజీ జడ్పీటీసీ కె. రఘుపతి రెడ్డి బృందం



**ప్రజా స్వేచ్ఛ జిల్లా ప్రతినిధి. వనపర్తి.**

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పెద్దమందడి మండలంలోని చెక్ డ్యాములను, చెరువులను బిఆర్ఎస్ నాయకులు సందర్శించారు. మంగళవారం పెద్దమందడి మండలంలోని జగతి పల్లి గ్రామ చెక్ డ్యామ్, చిలుకటోనీ పల్లి చెక్ డ్యామ్, వెల్టూర్ గోపాల సముద్రం చెరువును మాజీ జడ్పిటిసి కె.రఘుపతి రెడ్డి ఆధ్వర్యంలో, బిఆర్ఎస్ నాయకుల సందర్శించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... రైతు సంక్షేమం , సాగునీరు అందించేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వంలో చెక్ డ్యాముల నిర్మాణం, చెరువుల ఆధునీకరణ జరిగిందని వారు అన్నారు. చెక్ డ్యామ్ నిర్మాణం, చెరువుల ఆధునీకరణ వలన తెలంగాణలో సాగు విస్తీర్ణం పెరిగిందని తెలిపారు. చెక్ డ్యాములు, చెరువుల నిర్మాణం వలన భూగర్భ జలాల నీటిమట్టం పెరగడంతో పంట అధిక దిగుబడి సాధించవచ్చని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ముందు చూపుతో మండలంలోని చెక్ డ్యాములను, చెరువులను ఆధునీకరించడం జరిగిందని తెలిపారు. కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బిఆర్ఎస్ నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి మాజీ జెడ్పిటిసి కె.రఘుపతి రెడ్డి, వెల్టూర్ బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మలక్ సురేష్, చిత్తూరు కృష్ణారెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, సుద్ధ బాయ్ రాజు, అడివన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నేత కురసాల కన్నుమూత



**కాకినాడ బ్యూరో కాకినాడ రూరల్/ ప్రజా స్వేచ్ఛ**

కాకినాడ రూరల్ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభివృద్ధి అధ్యక్షులు కురసాల సత్యనారాయణ మంగళవారం ఉదయం ఒక ప్రైవేట్ హాస్పటల్లో కన్ను మూసారు. కాకినాడ రూరల్ మాజీ శాసనసభ్యులు మరియు మాజీ వ్యవసాయ శాఖామంత్రి, ఉత్తర ఆంధ్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అయిన కురసాల కన్నబాబు తండ్రిగా ఈయన సుపరిచితులు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం ఉదయం తుది శ్వాస వదిలారు. కురసాల ప్రార్థివ శరీరానికి సజ్జల రామకృష్ణారెడ్డి, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ తో పాటు మాజీ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి వంగా గీత తోట నరసింహం పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ, దాడిశెట్టి రాజా, చెల్లుబోయిన వేణుగోపాలరావు, గుడివాడ అమర్నాథ్, రాజమండ్రి మాజీ పార్లమెంటు సభ్యులు భరతు, తోట రాంజీ, ఆళ్ల రాజబాబు ఎమ్మెల్సీ పేరా భక్తుల రాజశేఖరం, అనంతబాబు, జమ్మలమడక నాగమణి, మత్స్యకార నాయకులు కురసాలు సత్యనారాయణకు నివాళులు అర్పించారు, కాకినాడ జిల్లాలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున కన్నబాబు ఇంటికి వచ్చి సత్యనారాయణకు నివాళులు అర్పించారు.

# మల్కిమియన్ పల్లి లో ఘనంగా బోనాల పండుగ

-గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఎం.రవినాయక్ జిల్లా దిశ కమిటీ మెంబెర్





**ప్రజా స్వేచ్ఛ వనపర్తి.**

ఘనపూర్ మండల పరిధిలోని మల్కిమియన్ పల్లి గ్రామం లో, మంగళవారం గంగమ్మ తల్లి నల్ల పోచమ్మ అమ్మవారు వనకన్యలు పోతురాజుల నృత్యాలు పలువురి ఆకట్టుకున్నాయి సెల్ఫీలతో పలువురు భక్తులు పోటీపడ్డారు. శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ అమ్మవారి దేవస్థానం లో, శ్రావణ మాస బోనాల జాతర ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించడం నిర్వహించుకున్నారు. ముందుగా గ్రామస్తులు, పోచమ్మ దేవాలయం వెళ్లి పూజా అనంతరం రథంపై కూర్చున్న అమ్మవారిని ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపుగా బోనాలు సమర్పించడం మహిళలు ఆటపాటలతో నాట్యాలు చేస్తూ బయలుదేరిన భక్తులు. దారి పొడుగునా వేషధారణలు, పోతురాజుల నృత్యాలతో, ఊరేగింపుగా శ్రీ పోచమ్మ అమ్మవారికి ఆలయ వద్దకు చేరుకొని మొక్కులు సమర్పించుకున్న భక్తులు. ఈ కార్యక్రమంలో ఎం.రవి నాయక్ మాట్లాడుతూ.. గంగమ్మ తల్లి నల్ల పోచమ్మ వానకన్యలు పోతురాజుల నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయని, అంగరంగ వైభవంగా శ్రావణమాస బోనాల జాతరలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పోచమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించినారని మైసమ్మ పెద్దమ్మ ఎల్లమ్మ వంటి పేర్లతో పిలిచే పోచమ్మ తల్లిని మహంకాళి అవతారంగా భావిస్తారని, శ్రావణ మాసంలో పోచమ్మ తల్లికి మహిళా భక్తులు ఉపవాసాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పిస్తారని అన్నారు. ప్రతి సంవత్సరం అత్యంత భక్తిశ్రద్ధలతో పలువురు భక్తులు బోనాలు సమర్పిస్తారని చూడడానికి పక్కగ్రామాలతో పాటు, గ్రామ ఆడపడుచులు, వారి బంధువులు, పెద్ద ఎత్తున పాల్గొని గ్రామంలో సుఖశాంతులు కలగాలని అమ్మవారి దీవెనలు మా గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని జిల్లా దిశ కమిటీ మెంబెర్ ఎం.రవి నాయక్ కోరుకున్నారు.

# బిజినెస్

# కొనుగోలుదారులకు బిగ్ రిలీఫ్.. తగ్గిన పసిడి ధరలు..!




బంగారం ధరలు కొనుగోలుదారులకు ఊరటనిచ్చాయి. విదేశీ మార్కెట్లలో బలమైన ట్రెండ్ మధ్య ధరలు తగ్గుముఖం పట్టాయి. 24 క్యారెట్ల గోల్డ్‌పై రూ.500 తగ్గి తులానికి రూ.1,00,420కి చేరుకుంది. 22 క్యారెట్స్ ధర రూ.450 తగ్గి రూ.1,00,050కి పతనమైంది. అలాగే, వెండి ధర సైతం దిగివచ్చింది. రూ.1000 తగ్గి కిలో ధర.. రూ.1,14,000కి చేరినట్లు ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ మధ్య వైట్ హౌస్‌లో జరిగిన శాంతి చర్చలు ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని ముగించే ఆశను రేకెత్తించాయని అబాన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సీఈవో చింతన్ మెహతా తెలిపారు. సమావేశంలో యూరోపియన్, నాటో నాయకులు పాల్గొన్నారు.భారత ప్రభుత్వం జీఎస్టీ నిబంధనల్లో మార్పుల కారణంగా డాలర్, రూపాయి బలహీనపడడం దేశీయ బంగారం ధరలపై ప్రభావం చూపుతోందని మిరే అసెట్ షేర్‌ఖాన్ కమోడిటీస్ అండ్ కరెన్సీల అధిపతి ప్రవీణ్ సింగ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో న్యూయార్క్‌లో స్పాట్ బంగారం 0.15 శాతం పెరిగి ఔన్స్‌కు 3,337.92 డాలర్లకు చేరుకుంది. అదే సమయంలో స్పాట్ వెండి 0.19 శాతం పెరిగి ఔన్స్‌కు 38.09 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. జాక్సన్ హోల్‌లో యూఎస్ ఫెడరల్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పావెల్ ప్రసంగం, ఫెడ్ ఇటీవలి సమావేశం వివరాలపై పెట్టుబడిదారులు దృష్టి సారించడంతో బంగారం ధరలు ఔన్స్‌కు 3,380 కంటే తక్కువగా పడిపోయాయని ఫెడ్ చైర్మన్ ఆగ్‌మాంట్ పరిశోధనా అధిపతి రెనిషా చైనాని తెలిపారు. ఇక హైదరాబాద్‌లో బంగారం ధరల విషయానికి వస్తే.. 24 క్యారెట్ల బంగారం రూ.1,00,750 ఉండగా.. 22 క్యారెట్ల పసిడి రూ.92,350 వద్ద ట్రేడవుతున్నది. ఇక వెండి కిలోకు రూ.1.26లక్షలు పలుకుతున్నది.

## భారతీయుల కోసం ఓపెన్‌ఏఐ చవకైన సబ్‌స్క్రిప్షన్ ప్లాన్..

### రూ. 399కే 'చాట్‌జీపీటీ గో'




భారతీయ వినియోగదారులకు ప్రముఖ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సంస్థ ఓపెన్‌ఏఐ గుడ్ న్యూస్ చెప్పింది. 'చాట్‌జీపీటీ గో' పేరుతో సరికొత్త, చవకైన సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌నుమంగళవారం ప్రకటించింది. కేవలం రూ.399కే ఈ ప్లాన్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ ప్లాన్ ద్వారా భారతీయ వినియోగదారులు అధిక వినియోగ పరిమితులు, ఇమేజ్ జనరేషన్, ఫైల్ అప్‌లోడ్స్, ఎక్స్‌టెండెడ్ మెమరీ వంటి ప్రీమియం ఫీచర్లను తక్కువ ధరకే పొందవచ్చు.ఉచిత ప్లాన్‌తో పోలిస్తే 'చాట్ జీపీటీ గో'లో మెసేజ్ లిమిట్, ఇమేజ్ జనరేషన్, ఫైల్ లేదా ఇమేజ్ అప్‌లోడ్‌లు 10 రెట్లు ఎక్కువగా ఉండనున్నాయి. అంతేకాదు, మెమొరీ కూడా ఉచిత ప్లాన్‌తో పోలిస్తే రెండింతలు ఎక్కువగా ఉండనుంది. భారత్‌లో ఓపెన్ ఏఐ టూల్స్‌కు డిమాండ్ దృష్ట్యా.. చాట్‌జీపీటీ గో పేరుతో కొత్త సేవల్ని తీసుకొచ్చినట్లు సంస్థ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇండిక్ లాంగ్వేజీ సపోర్టుతో పాటూ.. ఈ సబ్‌స్క్రిప్షన్‌కి యూపీఐ ద్వారా చెల్లింపులు చేయొచ్చని సంస్థ తెలిపింది.కాగా, భారత్‌లో ఇప్పటికే పలు ప్లాన్‌లు అందుబాటులో ఉన్న విషయం తెలిసిందే. పవర్ యూజర్ల కోసం ఉద్దేశించిన 'చాట్‌జీపీటీ ప్లస్' ప్లాన్ ధర నెలకు రూ. 1,999గా ఉంది. ఇక నిపుణులు, ఎంటర్‌ప్రైజ్‌ల కోసం 'చాట్‌జీపీటీ ప్రో' ప్లాన్‌ను నెలకు రూ. 19,900 రుసుముతో అందిస్తోంది. వాటికి అదనంగా ఈ కొత్త సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ అందుబాటులో ఉండనుంది.

## యాపిల్ కళ్లు చెదిరే డీల్..
## బెంగళూరు కార్యాలయానికి రూ.1,000 కోట్లు అద్దె..!



భారత్‌లో ఐఫోన్ల తయారీని భారీగా పెంచడంపై దృష్టి సారించిన దిగ్గజ టెక్ కంపెనీ యాపిల్ సంస్థ.. తయారీ, విక్రయ కార్యకలాపాల్ని వేగంగా విస్తరిస్తోంది. దేశీయంగా ఐఫోన్ ఉత్పత్తిని పెంచనున్నట్లు ఇప్పటికే యాపిల్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే తాజాగా బెంగళూరు లో ఎంబసీ జెనిత్ భవనంలో 2.7 లక్షల చదరపు అడుగుల కార్యాలయ స్థలాన్ని అద్దెకు తీసుకుంది.డేటా అనలిటిక్స్ సంస్థ ప్రాప్‌స్టాక్ వెల్లడించిన వివరాల ప్రకారం.. ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ ఎంబసీ గ్రూప్ కు చెందిన కమర్షియల్ ప్రాజెక్టు ఎంబసీ జెనిత్ లోని ఆ కార్యాలయ స్థలం కోసం 10 ఏళ్ల కాలానికి యాపిల్ సంస్థ డీల్ కుదుర్చుకుంది. 9 అంతస్తుల్లో (5 నుంచి 13వ అంతస్తు వరకు) విస్తరించి ఉన్న ఈ ఆఫీస్ స్పేస్ కోసం యాపిల్ సంస్థ నెలకు రూ.6.3 కోట్ల అద్దె చెల్లించనుంది. ఏడాదికి 4.5 శాతం చొప్పున అద్దె పెంపుతో పార్కింగ్, మెయింటెనెన్స్ చార్జీలతో కలిపిమొత్తం ఈ పదేళ్లలో సంస్థ రూ.1,000 కోట్లను అద్దెగా చెల్లించేందుకు ఒప్పందం చేసుకుంది. 2025 ఏప్రిల్ 3 నుంచి ఈ లీజు అమల్లోకి వచ్చింది. ఈ లీజు ఒప్పందంలో భాగంగా యాపిల్ రూ.31.57 కోట్లు డిపాజిట్ కూడా చేసింది. కాగా, 2024-25 ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి అతి పెద్ద మొబైల్ ఫోన్ల ఎగుమతిదారుగా యాపిల్ నిలిచిన విషయం తెలిసిందే. సుమారు రూ.1.5 లక్షల కోట్ల విలువైన ఫోన్లను ఎగుమతి చేసింది.

# కెప్టెన్‌గా సూర్య, వైస్ కెప్టెన్‌గా గిల్..
# ఆసియా కప్ జట్టును ప్రకటించిన బీసీసీఐ

ముంబై





ఆసియాకప్ లో ఆడే భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టనున్నాడు. సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ప్రారంభంకానున్న ఆ టోర్నీకి శుభమన్ గిల్ వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నాడు. ఇవాళ ముంబైలో సమావేశం అయిన బీసీసీఐ సెలెక్టర్ల బృందం భారత జట్టును ప్రకటించింది. మొత్తం 15 మంది ప్లేయర్ల బృందాన్ని వెల్లడించారు. అయ్యర్, జైస్వాల్‌కు చోటు దక్కలేదు.స్టాండ్ బై ప్లేయర్ల జాబితాలో కూడా శ్రేయాస్ అయ్యర్ పేరు లేదు. ఈ టోర్నీ కోసం అయిదుగురు రిజర్వ్ ప్లేయర్లను ప్రకటించారు. ప్రసిద్ధ కృష్ణ, వాషింగ్టన్ సుందర్, జైస్వాల్, రియాన్ పరాగ్, ధ్రువ్ జురెల్.. రిజర్వ్ లిస్టులో ఉన్నారు. అయితే ఆ జాబితాలో కూడా శ్రేయాస్ అయ్యర్ పేరు లేకపోవడం గమనార్హం. సెప్టెంబర్ పదో తేదీన యూఏఈతో ఇండియా ఫస్ట్ మ్యాచ్ ఆడనున్నది. దుబాయ్ వేదికగానే సెప్టెంబర్ 14వ తేదీన పాకిస్థాన్‌తో హైవోల్టేజ్ మ్యాచ్ జరగనున్నది. ఇక 19వ తేదీన ఒమన్‌తో చివరి రౌండ్ మ్యాచ్ ఆడనున్నది.

**భారత జట్టు..**

సూర్యకుమార్ యాదవ్, గిల్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివం దూబే, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ, బుమ్రా, హర్షదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, సంజూ శాంసన్, హర్షిత్ రాణా, రింకూ సింగ్.

# ఆసియా కప్‌లో శ్రేయాస్ అయ్యర్‌కు దక్కని చోటు..

### చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ రెస్పాన్స్ ఇదే..!



సెప్టెంబర్‌లో యూఏఈ వేదికగా జరుగనున్న ఆసియా కప్ కోసం 15 మంది సభ్యుల భారత జట్టును బీసీసీఐ గురువారం ప్రకటించింది. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలో భారత జట్టు ఈ టోర్నమెంట్‌లో ఆడనున్నది. శుభ్‌మన్ గిల్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఆసియా కప్ వచ్చే నెల 9 నుంచి మొదలుకానుండగా.. టీమిండియా తొలి మ్యాచ్‌ను సెప్టెంబర్ 10న ఆడుతుంది. అయితే, సీనియర్ బ్యాట్స్‌మెన్ శ్రేయాస్ అయ్యర్‌కు బీసీసీఐ మళ్లీ చోటు కల్పించకుండా మొండి చేయి చూపింది. టీ20 జట్టులో తప్పనిసరిగా అయ్యర్‌కు చోటు దక్కుతుందని అంతా భావించారు. బీసీసీఐ నిర్ణయం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఐపీఎల్‌లో శ్రేయాస్ బ్యాట్‌తో ఆకట్టుకున్నాడు. కెప్టెన్సీలో పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్ వరకు నడిపించాడు.టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌తో కలిసి విలేకరుల సమావేశంలో జట్టును ప్రకటించారు. అయితే, అయ్యర్‌కు ఎందుకు చోటు కల్పించలేదన్న ప్రశ్నించగా.. అగార్కర్ మాట్లాడుతూ యశస్వీ జైస్వాల్ విషయంలో ఇది దురదృష్టకమని వ్యాఖ్యానించాడు. అయ్యర్ విషయంలో ఇదే పరిస్థితి అని చెప్పారు. అయ్యర్‌కు చోటు కోసం జట్టులో నుంచి ఎవరిని తప్పించాలని ప్రశ్నించాడు. ఈ విషయంలో శ్రేయస్ అయ్యర్ తప్పిదం లేదని, తమ తప్పు కూడా లేదని చెప్పుకొచ్చాడు. అయ్యర్, జైస్వాల్ జట్టులో తప్పనిసరి పరిస్థితుల్లో చోటు కోల్పోవాల్సి వచ్చిందన్నాడు. యశస్వి జైస్వాల్ అవకాశం కోసం వేచి చూడడం దురదృష్టకరమని.. అభిషేక్ శర్మ ఓపెనర్‌గా అద్భుత ప్రదర్శన కనబరడంతో పాటు జట్టుకు ఎక్స్‌ట్రా బౌలింగ్ ఆప్షన్ లభిస్తుందన్నాడు. తమకు 15 మంది ఆటగాళ్లను మాత్రమే ఎంపిక చేసుకునే అవకాశం ఉందని చెప్పుకొచ్చాడు. ఇంకా జట్టులోకి ఎక్కువ మందిని తీసుకునే అవకాశం ఉంటే.. జట్టులో చేర్చుకునే వాళ్లమని స్పష్టం చేశారు. భారత జట్టు స్టార్ ఫాస్ట్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా గురించి సూర్యకుమార్ మాట్లాడుతూ.. టీ20 ప్రపంచ కప్ తర్వాత.. బుమ్రా టెస్ట్ క్యాలెండర్‌లో బిజీగా ఉన్నాడని.. ఇప్పుడు అతనికి సమయం ఉందని.. దాంతో జట్టులోకి తిరిగి వస్తున్నాడని పేర్కొన్నారు. బుమ్రా టీ20 జట్టులో చేరడం సంతోషంగా ఉందని అగార్కర్ తెలిపాడు. బుమ్రా ఎప్పుడూ అందుబాటులో ఉండాలని తాము కోరుకుంటున్నామని.. కానీ, గాయాలు అతన్ని చాలా ఇబ్బందిపెట్టాయని.. ఫిజియో పర్యవేక్షిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఎక్కువ సమయంలో అందుబాటులో ఉంటాడని ఆశిస్తున్నట్లు అగార్కర్ వివరించారు.

# స్పోర్ట్స్

## తెలుగమ్మాయికి వరల్డ్ కప్ ఛాన్స్..

### మంధానకు జోడీగా ప్రతీకా..!



ఏడాది తర్వాత టీ20ల్లో పునరాగమనం చేసి అదరగొట్టిన షఫాలీ వర్మ కు మహిళల వన్డే ప్రపంచ కప్ స్క్వాడ్‌లో చోటు దక్కలేదు. ఇంగ్లండ్ పర్యటనలో అద్భుతంగా రాణించిన తెలుగమ్మాయి శ్రీచరణి తొలిసారి ప్రపంచ కప్ బెర్తు దక్కించుకుంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న వరల్డ్ కప్ పోటీలకు మరో నలభై రోజులు ఉంది. టోర్నీ సన్నద్ధతను దృష్టిలో ఉంచుకొని మంగళవారం సెలెక్టర్లు 15 మందితో కూడిన స్క్వాడ్‌ను ప్రకటించారు. హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్‌గా, స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యారు.సొంతగడ్డపై జరుగుబోయే వరల్డ్ కప్‌లో టైటిల్ సాధించడమే లక్ష్యంగా పెట్టుకుంది భారత జట్టు. అందుకు తగ్గట్టుగా జట్టు కూర్పు ఉండాలని పటిష్టమైన స్క్వాడ్‌ను ప్రకటించారు సెలెక్టర్లు. కాబట్టి.. కొన్నిరోజులుగా వన్డేల్లో నిలకడగా రాణిస్తున్న వాళ్లనే స్క్వాడ్‌లోకి తీసుకున్నారు. ఇంగ్లండ్ గడ్డపై ఒక్క మ్యాచ్‌లో మెరిసి.. తాజాగా ఇండియా ఏ తరఫున విఫలైమన షఫాలీకి సెలెక్టర్లు షాకిచ్చారు.

ఓపెనర్‌గా ఆమెను టీ20లకే పరిమితం చేస్తూ యువకెరటం ప్రతీకా రావల్‌కు తీసుకున్నారు. ఈమధ్యే మంధానకు జోడీగా దంచేసిన ప్రతీకా.. వరల్డ్ కప్‌లోనూ ఇన్నింగ్స్ ఆరంభించనుంది. వికెట్ కీపర్లుగా రీచా ఘోష్, యస్తికా భాటియాలు చోటు దక్కించుకోగా ఆల్‌రౌండర్లుగా దీప్తి శర్మ, రాధా యాదవ్, స్నేహ్ రానా, అమన్‌జోత్ కౌర్‌లు ఎంపికయ్యారు. బౌలింగ్ యూనిట్‌లో రేణుకా సింగ్, శ్రీచరణి, క్రాంతి గౌడ్, అరుంధతి రెడ్డిలు ఉన్నారు. సెప్టెంబర్ 30 నుంచి మహిళల వన్డే వరల్డ్ కప్ షురూ కానుంది.

**వరల్డ్ కప్ స్క్వాడ్ :** హర్మన్‌ప్రీత్ కౌర్(కెప్టెన్), స్మృతి మంధాన(వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమీమా రోడ్రిగ్స్, రీచా ఘోష్(వికెట్ కీపర్), యస్తికా భాటియా(వికెట్ కీపర్), దీప్తి శర్మ, స్నేహ్ రానా, అమన్‌జోత్ కౌర్, రాధా యాదవ్, శ్రీ చరణి, క్రాంతి గౌడ్, అరుంధతి రెడ్డి, రేణుకా సింగ్ ఠాకూర్.

**స్టాండ్ బై :** తేజల్ హస్నబిస్, ప్రేమా రావల్, ప్రియా మిశ్రా, ఉమా ఛెత్రీ, మిన్ను మణి, సయాలీ సత్ఘారే.




# హారర్ చిత్రంతో రాబోతున్న రష్మిక..

## ఉత్కంఠ రేపుతున్న 'థామా' టీజర్

'స్త్రీ', 'భేదియా', 'ముంజ్యా' లాంటి హారర్ కామెడీ చిత్రాలను తెరకెక్కించిన బాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ మాడ్‌డాక్ ఫిలిమ్స్ మరో క్రేజీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ హారర్ యూనివర్స్‌లో రాబోతున్న తాజా చిత్రం 'థామా' . ఈ సినిమాకు ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తుండగా.. నేషనల్ క్రష్ రష్మిక మందన్నా, ఆయుష్మాన్ ఖురానా ప్రధనా పాత్రల్లో నటిస్తున్నారు. నవాజుద్దీన్ సిద్ధిఖీ విలన్ పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమా దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ టీజర్ చూస్తుంటే.. అతీంద్రియ శక్తులతో కూడిన ఓ రొమాంటిక్ చిత్రంగా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ చిత్రంలో రష్మిక తడకా పాత్రలో కనిపించబోతుండగా.. ఆయుష్మాన్ ఖురానా అలోక్‌గా, నవాజుద్దీన్ సిద్ధిఖీ యక్షసాన్‌గా, పరేశ్ రావల్ రామ్ బజాజ్ గోయెల్‌గా కనిపించబోతున్నారు.



# నంబర్ గేమ్ కొత్త సమస్య..

## కమల్ హాసన్ థగ్‌లైఫ్ ఫెయిల్యూర్‌పై శృతిహాసన్

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ టైటిల్ రోల్ పోషించిన కూలీ సినిమాలో కీలక పాత్రలో నటించింది శృతిహాసన్. కూలీ బాక్సాఫీస్ వద్ద రికార్డులు,కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. అయితే ఈ భామ కూలీ ప్రమోషనల్ ఇంటర్వ్యూలో తన తండ్రి కమల్ హాసన్ గురించి చేసిన కామెంట్స్ ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తున్నాయి.మణిరత్నం డైరెక్షన్‌లో కమల్ హాసన్ లీడ్ రోల్‌లో నటించిన థగ్‌లైఫ్ బాక్సాఫీస్ వద్ద ఊహించని విధంగా బోల్తా కొట్టిన విషయం తెలిసిందే. అయితే ఇంటర్వ్యూలో థగ్‌లైఫ్ ఫెయిల్యూర్ మీ తండ్రిపై ప్రభావం చూపుతుందా.? అని అడిగిన ప్రశ్నకు శృతిహాసన్ తనదైన శైలిలో స్పందించింది. పదేళ్ల క్రితం నంబర్స్ (అంకెలు) కు సంబంధించిన చర్చ జరుగలేదు. తన సొంత డబ్బంతా సినిమాకే ఖర్చు పెట్టే మనస్తత్వం నుండి నాన్నగారు వచ్చారు. జనాలు అంచనాలు వేసే నంబర్ గేమ్స్ ఆయనను ప్రభావితం చేయవంది శృతిహాసన్. అంతేకాదు ఇది (నంబర్ గేమ్) నవతరం ధనవంతుల సమస్య అని నేను అనుకుంటున్నానని చెప్పుకొచ్చింది.కమల్ హాసన్ స్వభావం మీ మీద పడిందా అని అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. అవును ఆయన స్వభావం (నీడ) నాపై ఎప్పుడూ ఉంటుంది. కానీ దానిని ఎదుర్కొంటానా..? లేదా అది అక్కడే ఉందని తెలుసుకుని నా డైరెక్షన్‌లో నేను నడుస్తున్నానా..? అనేది తెలియాలి. అప్పా (నాన్న) నాలోని వెలుగును కప్పి ఉంచే నీడగా కంటే.. నా జీవితంలో నీడను సృష్టించే సూర్యుడిలా ఉంటారంది శృతిహాసన్. మొత్తానికి శృతిహాసన్ తన తండ్రి గురించి గొప్పగా చెప్పకనే చెబుతూ చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.


# ప్రభాస్ ఇంకా చిన్నపిల్లాడే..

## ~~ఈశ్వర్ బ్యూటీ కామెంట్స్ వైరల్~~



అందం, అభినయం కలబోసిన రూపం శ్రీదేవి విజయ్ కుమార్ . కోలీవుడ్ నటుడు విజయ్ కుమార్ కుమార్తెగా ఈశ్వర్ సినిమాతో తెలుగుతెరకు పరిచయమయ్యింది. మొదటి సినిమాలోనే ఆమె అందం, అభినయం చూసి..ఇండస్ట్రీకి మరో స్టార్ దొరికింది అని చెప్పుకొచ్చారు. మొదటి సినిమా ఆశించిన ఫలితాన్ని అందించలేకపోయినా.. శ్రీదేవికి వరుస అవకాశలను అందించింది. అయితే అవేమి కూడా శ్రీదేవిని స్టార్ గా నిలబెట్టలేకపోయాయి. దీంతో శ్రీదేవి కెరీర్ ను వదిలేసి తండ్రి చూపించిన వ్యక్తిని వివాహమాడి గృహిణిగా సెటిల్ అయ్యింది.పెళ్లి తరువాత కూడా అడపాదడపా స్క్రీన్ పై కనిపిస్తూ వచ్చిన శ్రీదేవి బుల్లితెర షోస్ పై కనిపించి కనువిందు చేసింది. ఒక బిడ్డకు తల్లి అయినా కూడా అమ్మడితో ఈ మాత్రం అందం తగ్గలేదు. ఇక చాలా గ్యాప్ తరువాత శ్రీదేవి తెలుగులో సుందరకాండ సినిమాతో రీఎంట్రీ ఇస్తుంది. నారా రోహిత్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహించాడు. సుందరకాండ సినిమా ఆగస్టు 27 న రిలీజ్ కు రెడీ అవుతోంది. రిలీజ్ డేట్ దగ్గరపడుతుండడంతో ప్రమోషన్స్ మొదలుపెట్టిన చిత్ర బృందం వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ సినిమాపై హైప్ ను పెంచుతున్నారు.తాజాగా ఒక ఇంటర్వ్యూలో శ్రీదేవి మాట్లాడుతూ.. తన మొదటి సినిమా హీరో ప్రభాస్ గురించి చెప్పుకొచ్చింది. ' ఈశ్వర్ సినిమాతోనే ప్రభాస్ కు, నాకు స్నేహం మొదలయ్యింది. ఆ స్నేహం ఇప్పటికీ కొనసాగుతోంది. ప్రభాస్ ఇప్పుడు పెద్ద స్టార్ అయ్యిపోయాడు. అయినా కూడా అతనిలో మార్పు లేదు. ఇంకా చిన్నపిల్లాడిలానే నవ్వుతూ మాట్లాడతాడు' అంటూ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్

# 'కాంతార' నుంచి 'కులశేఖరుడి' పరిచయం




కన్నడ నటుడు రిషభ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కాంతార చాప్టర్ – 1.(Kantara Chapter 1) బ్లాక్ బస్టర్ మూవీ'కాంతార' సినిమాకు ప్రీక్వెల్ గా ఈ సినిమా రాబోతుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం అక్టోబర్ 02న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ప్రమోషన్స్ షురూ చేశారు మేకర్స్. ఇందులో భాగంగా ఇప్పటికే కథానాయిక రుక్మిణి వసంత్‌ని పరిచయం చేసిన చిత్రయూనిట్ తాజాగా మరో కీలక పాత్రను పరిచయం చేసింది. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య కులశేఖర పాత్రలో కనిపించబోతున్నట్లు ప్రకటించారు. ఈ పోస్టర్ చూస్తుంటే గుల్షన్ ఇందులో విలన్‌గా కనిపించబోతున్నట్లు తెలుస్తుంది.హొంబాలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరంగదూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. అజ్నీశ్ లోకనాథ్ సంగీతం అందిస్తున్నారు. ఇక ఈ చిత్రాన్ని కన్నడతో పాటు తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, ఇంగ్లిష్ భాషల్లో విడుదల చేయనున్నారు.

# ఆత్మగౌరవాన్ని సోషల్ మీడియాలో వెతకొద్దు.. దొరకదు..



నటి ఐశ్వర్యారాయ్ సోషల్ మీడియా వినియోగం గురించి మాట్లాడారు. సోషల్ మీడియాపై ఆందోళనగా ఉందని చెబుతున్నారు. ప్రజలంతా గుర్తింపు కోసం ఆరాటపడుతున్నారని అన్నారు. ప్రస్తుతం సొసైటీలో సోషల్‌మీడియా యూసేజ్ బాగా పెరిగిందనీ, వాటి ద్వారా వచ్చే లైక్స్, కామెంట్స్ జీవితాలను నిర్ణయించలేవని అన్నారు. 'మనకంటూ ఓ విలువ ఉంటుంది. దానిని ఏదీ నిర్ణయించలేదు. సోషల్ మీడియాలో వచ్చే లైక్స్, కామెంట్స్, షేర్‌లు ఇవి మనలోని ఆత్మవిశ్వాసాన్ని బయట ప్రపంచానికి చూపవు. నిజమైన అందం మనలోనే ఉంటుంది. నా దృష్టిలో సోషల్ మీడియాకు, దానితో వచ్చే ఒత్తిడికి మధ్య తేడా లేదు. తల్లిగా నాకు ఈ విషయంలో చాలా ఆందోళన కలుగుతుంది. వయసుతో సంబంధం లేకుండా అందరూ దీనికి బానిసలవుతున్నారు. దాన్ని దాటి ముందుకెళ్లినప్పుడే అసలైన ప్రపంచం కనిపిస్తుంది. ఆత్మగౌరవం కోసం సామాజిక మాధ్యమాల్లో వెతకొద్దు.. అది కచ్చితంగా అక్కడ దొరకదు' అని అన్నారు.ఐశ్వర్యా కామెంట్స్‌పై ప్రశంసలు వస్తున్నాయి. ప్రస్తుతం యువతకు కావాల్సిన మెసేజ్ ఇదేనని అభిప్రాయపడుతున్నారు. గతేడాది 'పొన్నియిన్ సెల్వన్ 2'లో మెరిశారు. మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో విక్రమ్, ఐశ్వర్యరాయ్, జయం రవి, కార్తి, త్రిష కీలక పాత్రల్లో నటించారు.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492